1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health

Best for Readers

THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 76 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 19 మార్చి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 76 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Thursday 19 March 2026 PAGES : 8 PRICE : 3/-







పాఠకులకు, ప్రకటనకర్తలకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది మరియు రంజాన్ పండుగ శు భాకాంక్షలు... ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా మా పత్రికకు సెలవు. అనగా 19.03.2026 మరియు 20.03.2026 రెండు రోజులు మా పత్రికకు సెలవు. కావున పత్రిక పునర్దర్శనం ఆదివారం 22.03.2026.

షణ్ముఖ వెలుగు దినపత్రిక యాజమాన్యం.

# దివ్యాంగుల ఆత్మగౌరవమే లక్ష్యం..

# ఏపీలో 'దివ్యాంగశక్తి' పథకం ప్రారంభం









(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 18)
దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని పెంచుతూ, వారి సాధికారతకు బాటలు వేసే దిశగా ఏపీ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగశక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. మంగళగిరిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళగిరి బస్టాండ్ నుంచి రాజధాని ప్రాంతంలోని పెనుమాక వరకు సుమారు 11 కిలోమీటర్ల పాటు దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా 40 శాతానికి పైగా వైకల్యం ఉన్న దివ్యాంగులు ఏపీఎస్ఆర్టీసీకి చెందిన పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించవచ్చు. దివ్యాంగులతో పాటు వారి సహాయకులకు ప్రయాణ ఛార్జీలో 50 శాతం రాయితీ కల్పించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 12.76 లక్షల మంది దివ్యాంగులకు ప్రయోజనం చేకూరనుంది. ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ.207 కోట్లను ఆర్టీసీకి చెల్లించనుంది. పథకం ప్రారంభం అనంతరం సీఎం చంద్రబాబు తన నివాసంలో పలువురు దివ్యాంగులకు ఆత్మీయ విందు ఏర్పాటు చేసి, వారితో కలిసి భోజనం చేశారు.


## డ్యాం భద్రతకు భరోసా ఇవ్వాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 18)
పోలవరం ప్రాజెక్టులో కీలకమైన ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ డ్యామ్ నిర్మాణంలో నాణ్యత పాటిస్తూ డ్యాం భద్రతకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ఇక్కడ పని చేసే అందరిపై ఉందని కేంద్ర జలసంఘంలోని మట్టి, రాయి పరిశోధన సంస్థ ▶మిగతా 2లో

## పార్టీకి నష్టం చేసే వారిని మోయలేం: పుట్టా మహేశ్ వ్యవహారంపై చంద్రబాబు సీరియస్

మొయినాబాద్ డ్రగ్స్ కేసు వ్యవహారం తెలుగుదేశం పార్టీలో పెను తుపాను సృష్టిస్తోంది. ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ పేరు ఈ కేసులో ప్రముఖంగా వినిపించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. క్రమశిక్షణ విషయంలో రాజీ పడే



ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. తిరుపతి జిల్లా ఎమ్మెల్యేలతో జరిగిన సమావేశంలో చంద్రబాబు ఈ అంశంపై స్పందిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. యువతను రాజకీయాల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పుట్టా మహేశ్ కు ఎంపీ టికెట్ ఇస్తే, ఆయన ఆ అవకాశాన్ని దుర్వినియోగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి డ్రగ్స్ పార్టీలకు వెళ్లడం క్షమించరాని తప్పని, ఇలాంటి వారి ప్రవర్తన వల్ల పార్టీ సమాధానం చెప్పుకోవాల్సి రావడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దురలవాట్లతో పార్టీ పరువు తీసే వారిని మోయాల్సిన అవసరం తెలుగుదేశం పార్టీకి లేదని చంద్రబాబు కుండబద్దలు కొట్టారు. టీటీడీ మాజీ చైర్మన్, ప్రస్తుత మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కుమారుడైన మహేశ్... మంచి రాజకీయ నేపథ్యం ఉండి కూడా ఇలా ప్రవర్తించడం సరికాదని చంద్రబాబు హితవు పలికారు. ఇప్పటికే పార్టీ నుండి షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయని, ఐదు రోజుల్లోగా వివరణ ▶మిగతా 2లో



## మరింత బాధ్యతతో ఆరెస్సెస్ సమాజ సేవ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 18)
'ఆరెస్సెస్‌పై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోంది. స్వయం సేవకులు మరింత బాధ్యతతో సమాజ సేవలో పాల్గొనాలంటూ అఖిల భారత ప్రతినిధి సభ పిలుపునిచ్చింది' అని ఏపీ సహ సంఘ్ చాలక్ సుంకవల్లి రామకృష్ణ చెప్పారు. సంఘ్ శతాబ్ది సంవత్సరాన్ని పురస్కరించుకుని సమాజ ఐక్యత దిశగా ▶మిగతా 2లో

## కాలాన్ని గౌరవించడమే ఉగాది పరమార్థం




(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 18)
'వివిధ రాష్ట్రాల ప్రజలు ఉగాదిని వేర్వేరు పేర్లతో పిలిచినా దాని పరమార్థం కాలాన్ని గౌరవించుకోవడమే. ప్రకృతిని ప్రేమించడం, కష్ట సుఖాలను సమానంగా ఆస్వాదించడం, నలుగురితో ఆనందం పంచుకోవడం ఉగాదిలో పరమార్థాలు' అని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. మంగళవారం విశాఖలోని కళాభారతి ఆడిటోరియంలో సనాతన ధర్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయ్ నిర్మాణ్ కంపెనీ ఛైర్మన్ సూరపనేని విజయ్‌కుమార్‌కు ఉగాది పురస్కారం ప్రదాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విజయ్‌కుమార్ దంపతులను సన్మానించారు. మాజీ సీఎస్ ఎల్‌వీ సుబ్రహ్మణ్యం సభకు అధ్యక్షత వహించారు. వెంకయ్యనాయుడు మాట్లాడుతూ... 'మన తర్వాత మనం జీవించి ఉండాలంటే మంచి పనులు చేయాలి. విజయ్‌కుమార్ కుటుంబం కళలు, సంగీతం, సాహిత్యానికి చేసిన సేవలు మనందరికీ స్ఫూర్తి' అని కొనియాడారు.

### నాయకుల తిట్ల గురించి చెప్పడం లేదు

'మిగతావాటితో పోలిస్తే తెలుగు తిట్లు అద్భుతంగా ఉంటాయి. ఎవర్నైనా అనాల్సి వస్తే కూడా మన ఔన్నత్యాన్ని కాపాడుకుంటూ మాట్లాడాలి. నేను రాజకీయ నాయకుల తిట్ల గురించి చెప్పట్లేదు. వాళ్ల భాషగురించి చెప్పట్లేదు. నీ ఇల్లు సల్లగుండ, నీ బద్ధకం బంగారం కానూ అంటూ తిడుతూ కూడా మంచిని కోరుకోవడం మన సంస్కృతి ప్రత్యేకత. ఇటీవల కొందరు ▶మిగతా 2లో

## అక్రమ వలసదారులకు ట్రంప్ భారీ ఆఫర్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 18)
అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వలసదారులను దేశం నుంచి పంపించేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం సరికొత్త వ్యూహాన్ని ప్రకటించింది. బలవంతంగా కాకుండా, వారంతట వారే స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లేవారికి భారీ ప్రోత్సాహకాన్ని అందిస్తోంది. ఇలా వెళ్లేవారికి 2,600 డాలర్లు (సుమారు రూ. 2.40 లక్షలు) 'ఎగ్జిట్ బోనస్'గా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. ఈ నగదు ప్రోత్సాహకంతో పాటు,



వారి స్వదేశాలకు వెళ్లేందుకు అయ్యే విమాన ప్రయాణ ఖర్చులను కూడా ప్రభుత్వమే భరించనుంది. ఈ పథకం కింద లబ్ధి పొందాలనుకునే వారు 'సీబీపీ హోమ్' అనే ప్రత్యేక యాప్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా నమోదు చేసుకున్న వారిని బలవంతపు బహిష్కరణ జాబితా నుంచి తొలగిస్తారు. ఈ కొత్త విధానం వల్ల ప్రభుత్వానికి ▶మిగతా 2లో

## ఎంపీ మహేశ్ నిర్వాకంపై చంద్రబాబు ఆగ్రహం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 18)
ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ చేసిన తప్పునకు పార్టీ సమాధానం చెప్పుకొనే పరిస్థితి రావడం దురదృష్టకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పులు చేస్తూ, దురలవాట్లతో



నష్టం చేసేవాళ్లను పార్టీ మోయాల్సిన అవసరమేంటని ఆయన మండిపడ్డారు. మంగళవారం తిరుపతి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో ఆయన.. మహేశ్ యాదవ్ డ్రగ్స్ వ్యవహారంపై సీరియస్‌గా స్పందించారు. '2024 ఎన్నికల్లో యువతను ప్రోత్సహించాలన్న మంచి ఉద్దేశంతో మహేశ్ యాదవ్‌కు సీటు ఇచ్చి చట్టసభలకు పంపాం. ఎంపీగా ఉండి అలాంటి పార్టీలకు వెళ్లడమే తప్పు. వచ్చిన అవకాశాన్ని కొందరు దుర్వినియోగం చేసుకుంటున్నారు. ▶మిగతా 2లో

## 19 న శ్రీగిరిలో ఉగాది వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 19 వ తేదీ గురువారం శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలను నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడించారు. కార్యక్రమాలలో భాగంగా గురువారం ఉదయం 9 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు, విశేష అలంకరణ, సువర్ణ అష్ట దళ పద్మ పాదార్చన జరుగుతాయి. సాయంత్రం 6.30 గంటలకు శ్రీవారి ఆస్థాన కార్యక్రమం, ప్రముఖ పురోహితులు మఠంపల్లి దక్షిణామూర్తి శాస్త్రి చే పంచాంగ శ్రవణం జరుగుతాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.

## దివ్యాంగుల ఉచిత బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర






(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 18)

స్థానిక ఆర్టీసీ డిపోలో బుధవారం దివ్యాంగశక్తి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర జండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ షయానా బేగం, ఆర్డీవో ప్రభాకర్, ఎమ్మార్వో జయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీధర్‌తో కలిసి దివ్యాంగ శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించడంలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర మానవతా సెంట్రల్ కమిటీ కన్వీనర్ సోమిశెట్టి శ్రీనివాసులు కి అవకాశం కలిపించి దివ్యాంగుని గుర్తించారు. ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌డిఏ ప్రభుత్వం దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యాన్ని అందించడం ఎంతో అభినందనీయం అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోనే దివ్యాంగులకు పెన్షన్లు ఇవ్వడంలో మొదటి స్థానంలో ఉన్న మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి మానవతా కనిగిరి శాఖ ధన్యవాదములు తెలియచేశారు.

## యాసిడ్ అటాక్ సర్వైవర్స్ మ్యాపింగ్, పోష్ యాక్ట్ పై అవగాహన





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 18)

మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ,ఐసీడీఎస్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా బుధవారం కనిగిరి మండలం మాచవరం సెక్టార్ పరిధిలోని చాకిరాల గ్రామం అంగన్వాడీ కేంద్రం నందు యాసిడ్ అటాక్ సర్వైవర్స్ మ్యాపింగ్, పోష్ యాక్ట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ సి హెచ్ జ్యోతి మాట్లాడుతూ యాసిడ్ దాడులు అత్యంత క్రూరమైన నేరాలలో ఒకటని, ఇటువంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధితులు వెంటనే పోలీసులను సంప్రదించి చట్టపరమైన రక్షణ పొందాలని సూచించారు. పారా లీగల్ వాలంటీర్, సర్టిఫైడ్ మాస్టర్ రిసోర్స్ పర్సన్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు మాట్లాడుతూ లైంగిక వేధింపులు అంటే ఏమిటి, వాటి రకాలు, బాధితులు ఎలా ఫిర్యాదు చేయాలి, చట్టపరమైన రక్షణలు ఏమిటి అనే అంశాల పై సమగ్రంగా అవగాహన కల్పించారు. అలాగే మహిళలు భయపడకుండా తమ హక్కులను వినియోగించుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితిలో పోలీస్ 100, 112, మహిళా హెల్ప్ లైన్, న్యాయ సేవాధికార సంస్థ హెల్ప్ లైన్ 15100 టోల్ ఫ్రీ నెంబర్లు ను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో సి హెచ్ సౌజన్య లక్ష్మి, వి ఆదిలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు డి దీపిక, ఎస్‌కె జరినా, ఎం జ్యోతి, ఆశా కార్యకర్తలు నాగరత్తమ్మ, మహిళలు, కిశోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## పార్టీకి నష్టం చేసే వారిని మోయలేం పుట్టా మహేశ్ వ్యవహారంపై చంద్రబాబు సీరియస్

ఇవ్వాలని ఆదేశించామని గుర్తు చేశారు. వివరణ సంతృప్తికరంగా లేకపోతే కఠినమైన క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. నాయకులంతా ప్రజల్లో విశ్వసనీయతను కాపాడుకోవాలని, వ్యక్తిగత ప్రవర్తన విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని పార్టీ నేతలకు సూచించారు.

## మరింత బాధ్యతతో ఆరెస్సెస్ సమాజ సేవ

కృషిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం మాట్లాడారు. 'సంఘ్ విస్తరణను మరింత వేగవంతం చేయాలని హరియాణాలోని సమల్కాలో ఈ నెల 13 నుంచి 15 వరకు జరిగిన ఆరెస్సెస్ అఖిల భారత ప్రతినిధి సభ నిర్ణయించింది' అని వివరించారు. రాష్ట్ర ప్రచార ప్రముఖ్ బయ్యా శ్రీనివాసులు మాట్లాడుతూ... 'ఆరెస్సెస్ ద్వారా సమాజంలో పరివర్తన కోసం గోసేవ, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్, స్వదేశీ స్వావలంబన, పౌర విధులు, సామాజిక సమరసత కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నాం. గతేడాది రాష్ట్రంలో 3,085కిపైగా కేంద్రాల్లో కార్యక్రమాలు చేపట్టగా 12 లక్షల మంది పాల్గొన్నారు' అని వెల్లడించారు.

## కాలాన్ని గౌరవించడమే ఉగాది పరమార్థం

సనాతన ధర్మం అంటే అవాకులు, చవాకులు పేలుతున్నారు. చెడు మార్గం అనుసరించేవాళ్లు సనాతన ధర్మాన్ని విమర్శిస్తుంటారు. పాతచింతకాయ పచ్చడి రుచి ఎలా ఉంటుందో తింటేకానీ తెలియదు. తిరిగి నూతన విద్యావిధానంలో మన భారతీయ సంస్కృతి, సంపద, చరిత్రకు ప్రాధాన్యం ఇచ్చే ప్రయత్నాలు జరగడం సంతోషం' అని వెంకయ్యనాయుడు అన్నారు.

**విశాఖ రావాలని మనసు ఉవ్విళ్లూరుతుంది**

'13 నెలల వయసులో మా అమ్మను కోల్పోయాను. నేను అమ్మమ్మ, తాతల వద్ద పెరిగాను. మా తాత స్ఫూర్తితో దేశంలో రెండో అత్యున్నత రాజ్యాంగపదవి వరకు చేరుకున్నానంటే మా పెద్దలే కారణం. విశాఖ అంటే ఎంతో ఇష్టం. తెన్నేటి విశ్వనాథం ప్రభావంపై నాపై ఎంతో ఉంది. విశాఖ రావాలని మనసు ఎప్పుడూ ఉవ్విళ్లూరుతుంది' అని వెంకయ్యనాయుడు అన్నారు.

## అక్రమ వలసదారులకు ట్రంప్ భారీ ఆఫర్

ఆర్థికంగా భారీ ఆదా అవుతుందని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం పేర్కొంది. ఒక వలసదారుడిని బలవంతంగా అరెస్ట్ చేసి, దేశం నుంచి పంపడానికి సుమారు 18,245 డాలర్లు ఖర్చవుతుండగా, ఈ స్వచ్ఛంద పథకానికి కేవలం 5,100 డాలర్లతోనే పని పూర్తవుతుందని తెలిపింది. ఇది అమెరికా పన్ను చెల్లింపుదారుల డబ్బును ఆదా చేస్తుందని వివరించింది.అయితే, ఈ అవకాశాన్ని వినియోగించుకోని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు హెచ్చరించారు. "గౌరవంగా వెళ్లిపోండి, లేదంటే మేమే పట్టుకుని అరెస్ట్ చేస్తాం. అప్పుడు మళ్లీ అమెరికాలో అడుగుపెట్టలేరు" అని సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోమ్ స్పష్టం చేశారు. గతంలో 1,000 డాలర్లుగా ఉన్న ఈ బోనస్‌ను, ట్రంప్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా 2,600 డాలర్లకు పెంచింది. ఇప్పటివరకు ఈ విధానంలో సుమారు 22 లక్షల మంది అమెరికాను వీడినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

## ఎంపీ మహేశ్ నిర్వాకంపై చంద్రబాబు ఆగ్రహం

మంచి రాజకీయ నేపథ్యం నుంచి వచ్చినవారే తమకు దక్కిన అవకాశాన్ని దుర్వినియోగం చేసుకుంటే ఎలా?' అని సీఎం వ్యాఖ్యానించారు. గతంలో క్రమశిక్షణ ఉల్లంఘించిన నేతలపై కఠిన నిర్ణయాలు తీసుకున్నామని గుర్తుచేశారు. తెదేపాలో నాయకులంతా క్రమశిక్షణతో మెలగాల్సిందేనని.. ఎవరికీ వెసులుబాటు ఉండదని చంద్రబాబు స్పష్టం చేశారు.

## డ్యాం భద్రతకు భరోసా ఇవ్వాలి

(సీఎస్ఎంఆర్ఎస్) డైరెక్టర్ చిత్ర అన్నారు. ప్రాజెక్టు క్యాంపు కార్యాలయంలో మంగళవారం పీపీఏ, వ్యాప్‌కోస్, క్వాలిటీ కంట్రోల్, జలవనరులశాఖ అధికారులతో ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌ను డైరెక్టర్ ప్రారంభించారు. దిల్లీలోని కేంద్ర జలసంఘంలో ఈ వర్క్‌షాప్ నిర్వహించాల్సి ఉందన్నారు. అయితే అన్ని విభాగాలను తీసుకెళ్లడం ఖర్చుతో కూడుకున్నదని, పైగా ఇక్కడ పనులు కుంటుపడతాయనే ఉద్దేశంతో ఇక్కడే పెట్టాల్సిందిగా చేసిన విజ్ఞప్తిపై సీడబ్ల్యూసీ సానుకూలంగా స్పందించి ఆ మేరకు ఏర్పాటు చేసినట్లు ప్రాజెక్టు ఎస్ఈ కె.రామచంద్రరావు చెప్పారు. పనుల్లో నాణ్యత, మట్టి, రాయిపై చేసే పరీక్షలు అందుకు సంబంధించిన నివేదికలు తయారు చేసే విధానంపై అవగాహన కల్పించడంతోపాటు సీనియర్ శాస్త్రవేత్త మనీష్‌గుప్తా గతంలో నిర్మించిన పలు డ్యామ్‌లలో తలెత్తిన లోపాలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. వారి వెంట పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) సీఈ రమేశ్‌కుమార్, క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ తిరుమలరావు, ఈఈ శ్రీనివాసరావు, శాస్త్రవేత్తలు, జలవనరులశాఖ ఈఈ, డీఈలు, ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఆత్మగౌరవమే లక్ష్యం.. ఏపీలో 'దివ్యాంగశక్తి' పథకం ప్రారంభం













**దివ్యాంగులకు అండగా ఉంటాం: సీఎం చంద్రబాబు**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... "దివ్యాంగులంటే విభిన్న ప్రతిభావంతులు. వారిలో ఆత్మవిశ్వాసం నింపి, సాధికారత సాధించేలా చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. కేవలం సాయం అందించడమే కాకుండా, వారి ఖర్చులను తగ్గించి గౌరవాన్ని పెంచడంపైనే దృష్టి సారించాం. గతంలో రూ.500గా ఉన్న పింఛన్‌ను మేమే దశలవారీగా పెంచాం. ఇప్పుడు రూ.6,000 ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మాదే. తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారికి రూ.10 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు అందిస్తున్నాం. ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణంతో వారికి నెలకు సుమారు రూ.2,000 వరకు ఆదా అవుతుంది" అని వివరించారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం వల్లే దివ్యాంగుల పింఛన్ పెరిగిందని, 'దివ్యాంగశక్తి' వంటి పథకాలు అమలవుతున్నాయని చంద్రబాబు గుర్తుచేశారు. "గత ప్రభుత్వం దివ్యాంగులకు ఒక్క రూపాయి కూడా పింఛన్ పెంచలేదు. అంతేకాకుండా, దివ్యాంగుల కోటాలో అర్హత లేని వారు కూడా ఉద్యోగాలు, పింఛన్లు పొందడం బాధాకరం. అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాం" అని సీఎం స్పష్టం చేశారు. మహిళల కోసం ప్రవేశపెట్టిన 'స్త్రీశక్తి' పథకం ద్వారా ఇప్పటికే 52 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయని, అదే స్ఫూర్తితో 'దివ్యాంగశక్తి' కూడా విజయవంతమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**కూటమి ప్రభుత్వం కలకాలం ఉండాలి: దివ్యాంగులు**

ముఖ్యమంత్రి ఇచ్చిన విందులో పాల్గొన్న దివ్యాంగులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. రూ.6,000 పింఛన్‌తో పాటు ఇప్పుడు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ లాంటి వారికి అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం మరో 15 ఏళ్లు అధికారంలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొందరు దివ్యాంగులు తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగుల ముసుగులో కొందరు తప్పుడు ధ్రువపత్రాలతో ప్రభుత్వ పథకాలు, ఉద్యోగాలు పొందుతున్నారని, దీనిపై క్షుణ్ణంగా విచారణ జరిపి అనర్హులను ఏరివేయాలని ముఖ్యమంత్రిని కోరారు. వారి విజ్ఞప్తిపై సీఎం సానుకూలంగా స్పందించినట్టు తెలిసింది.


## కౌలు రైతులకు నూతన కౌలు చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి



**వీరారెడ్డి**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)

రాష్ట్రంలోని కౌలు రైతుల రక్షణ, సంక్షేమం కోసం నూతన కవులు చట్టాన్ని తీసుకురావాలని రుణ సదుపాయం , ఇతర ప్రభుత్వ ఫలాలను అందించాలని కోరుతూ బుధవారం ప్రకాశం భవన్ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం డిఆర్ఓ ఓబులేసుకి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో సాగవుతున్న వ్యవసాయ భూములో 70శాతం కౌలు రైతులేనని అన్నారు. కౌలు రైతులకు గ్రామ సభల ద్వారా భూ యజమాని ప్రమేయంతో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయాలి సాగు చేస్తున్న ప్రతి కౌలు రైతు పేరును ఈ పంట పోర్టర్లో నమోదు చేసి వారికి ప్రభుత్వం అందించే వివిధ పథకాల ప్రయోజనాలను అందేలా చూడాలి భూ యజమాని పాత బకాయితో నిమిత్తం లేకుండా పంట హామీపై కౌలు రైతులకు రెండు లక్షల వరకు సున్నా వడ్డీతో బ్యాంకు రుణాలు అందించాలి. భూమిలోనే ప్రతి కవులు రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేల ఆర్థిక సహాయం అందించాలి. కౌలు రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలి . ఉచిత పంటల బీమా పథకాన్ని పునర్ గురించి గత రెండేళ్ల భీమా క్లైములు వెంటనే చెల్లించాలి. పంట దిగుబడి పెంచేందుకు సూక్ష్మ పోషకాలు మరియు నాణ్యమైన ధ్రువీకరించబడిన విత్తనాలను యంత్ర పరికరాలను 90 శాతం సబ్సిడీ పై కౌలు రైతులకు అందించాలి. కౌలు రైతులందరికీ కిసాన్ క్రెడిట్ కార్డులు మరియు కిసాన్ విశిష్ట గుర్తింపు సంఖ్యను జారీ చేయాలి దేవాదాయ ధర్మాదాయ భూములు సాగు చేసుకుంటున్నా కవులు దారులకు శాశ్వత గుర్తింపు కార్డులు జారీ చేయాలి విధానాన్ని రద్దు చేయాలి. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు యు ప్రకాశరావు, శ్రీనివాస్, పి అంజయ్య, కే వెంకటేశ్వర్లు, సర్దార్, ఇజ్రాయిల్, తదితరులు పాల్గొన్నారు.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

19.03.26 గురువారం


## ప్రకాశం భవనంలో పటిష్ట నిఘా..!



4

## జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)



రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ' శ్రీ పరాభవ ' నామ సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

## బీచ్‌లను అందంగా, శుభ్రంగా ఉంచాలి



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 18)

బాపట్ల జిల్లాలోని బీచ్ లు అందంగా, శుభ్రత, సురక్షితంగా ఉంచడం, చిన్న చిన్న షెడ్లు, సీటింగ్ చైర్స్, ఫుడ్ స్టాల్స్ ఏర్పాటుతో అభివృద్ధి చెందుతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. కోస్తా తీర ప్రాంతాల కలెక్టర్లతో రెవెన్యూ ఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా రాజధాని అమరావతి నుంచి బుధవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లాలో బీచ్ ల అభివృద్ధి ప్రణాళికపై కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. బీచ్‌ల అభివృద్ధి నూతన విధానాన్ని అమలులోకి తీసుకురావడం ద్వారా పర్యాటకుల సంఖ్యతో పాటు ఆదాయ వనరులు పెరుగుతాయని కలెక్టర్ చెప్పారు. మూడు రోజులు గోవాలో పర్యటించామని, తీరం వెంబడి అక్కడి బీచ్ ల వద్ద 200 మీటర్ల లోపు బీచ్ సాక్స్ విధానాలు అమలులో ఉన్నాయన్నారు. ఎలాంటివి ఏర్పాటు చేయాలో సర్వే చేశామన్నారు. ఆహార పదార్థాలు పర్యాటకులకు మెరుగైన సేవలు అందించడం, బీచ్ ల వద్ద గొడుగులు, కుర్చీల్లో సేదదీరే ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. బార్ షాపుల ఏర్పాటు, అమ్మకాలు, సమయాలు వంటి అనుమతులపై చర్చించారు. రామాపురం బీచ్ వద్ద 22 రిసార్ట్స్ ఉన్నాయని కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లారు. బీచ్ సాక్స్ విధానాలతో మరింత ఆదాయ వనరులు పెరిగే అవకాశాలపై ఆయన వివరించారు.

4

# దివ్యాంగ శక్తి పథకాన్ని దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 18)



దివ్యాంగ శక్తి పథకాన్ని దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో దివ్యాంగ శక్తి పథకాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు ఒక విశేషమైన రోజుగా ఆయన అభివర్ణించారు. మహిళలు సబలం అవటం కొరకు, వారి అవసరాల నిమిత్తం ప్రభుత్వం మహిళలకు శ్రీ శక్తి పథకం అందజేయడమైనదని ఆయన అన్నారు. బుధవార దివ్యాంగుల కొరకు దివ్యాంగ శక్తి పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళగిరిలో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. వికలాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని విస్తరించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంద్రధనస్సు కార్యక్రమం కింద వివిధ పథకాలు ప్రవేశపెట్టడమైనదని అన్నారు. దివ్యాంగుల శక్తి పథకాన్ని ప్రజాప్రతినిధులు వారి వారి నియోజకవర్గాలలో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. 40 శాతం, అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు ఈ పథకానికి అర్హులని ఆయన తెలిపారు. జిల్లాలో సదరం ధ్రువీకరణ పత్రాలు 22,518 మంది పొంది ఉన్నారని వీరందరూ ఈ పథకానికి అర్హులని ఆయన తెలిపారు. ఇప్పటివరకు ఆర్టీసీ బస్సులో దివ్యాంగులు 50 శాతం రాయితీతో ప్రయాణమునకు అవకాశం కలదని, ఇప్పటినుండి ఈ పథకం ద్వారా ఉచిత ప్రయాణం సౌకర్యం లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ పథకం సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులలో ఉచితంగా ప్రయాణించడానికి ఈ పథకం వర్తిస్తుందని ఆయన తెలిపారు. దివ్యాంగశక్తి పథకాన్ని వినియోగించుకోవడానికి దివ్యాంగులు తప్పనిసరిగా సదరం సర్టిఫికెట్ పొంది ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. సదరం సర్టిఫికెట్లు లేని వారు సర్టిఫికెట్ల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా బస్సు ప్రయాణాలలో దివ్యాంగులకు ఉచితంగాను, వారితో పాటు వచ్చే ఎస్కార్ట్ వారికి టికెట్ చార్జీలో 50 శాతం రాయితీ ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. పై తెలిపిన బస్ సర్వీసులో ఉచితంగాను, నాన్ స్టాప్, ఇంటర్ స్టేట్, సప్తగిరి ఎక్స్ప్రెస్ మరియు అల్ట్రా డీలక్స్ బస్సులకు పిడబ్ల్యుడి యొక్క పథకంతో ఎస్కార్ట్ తో సహా చార్జీల 50 శాతం రాయితీ లభిస్తుందని తెలిపారు. బస్సులో ప్రయాణించినప్పుడు ▶మిగతా 4లో...

# దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)




ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పిలుపునిచ్చారు. 'ఇంద్రధనస్సు' పథకంలో భాగంగా దివ్యాంగుల కోసం ఆర్టీసీ బస్సులలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ' దివ్యాంగ శక్తి ' ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని బుధవారం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, ఒంగోలు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావులతో కలిసి ప్రకాశం బస్సు స్టేషన్ లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం, తాజాగా ఆర్టీసీ బస్సులలో కూడా ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది అన్నారు. ' స్త్రీ శక్తి ' పథకానికి వర్తించినట్లుగానే పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు.

4

# సంకల్పం ముందు చిన్నబోయిన అనారోగ్యం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)

ఆడుతూ పాడుతూ సరదాగా తిరగాల్సిన వయస్సు ఆ బాలుడిది. అందరితో కలిసి మెలసి చదువుకోవాల్సిన వయస్సు తనది. కానీ, ఆ దేముడికి ఏ కన్ను కుట్టిందేమో గానీ ఆ చిన్నారిని అనారోగ్యం చుట్టుముట్టింది. ఆ బాలుడి ఊపిరితిత్తుల దెబ్బతిన్నాయి. తనకి ఏ మాత్రం ఊపిరి అందకపోయినా.. వెంటనే ఆతనికి ఆక్సిజన్ అందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి పరిస్థితుల్లోనే తాను పదో తరగతి పరీక్షలు రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ విద్యార్థి పేరే కట్టా కౌశిక్. ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం పాదర్తి గ్రామానికి చెందిన కట్టా శేఖర్ కుమారుడు ఈ చిన్నారి. రెండు రోజుల క్రితం ప్రారంభమైన పదో తరగతి పరీక్షలకు తన అనారోగ్యాన్ని లెక్క చేయకుండా ఆక్సిజన్ సిలిండర్‌తో ఆక్సిజన్ తీసుకుంటూ పరీక్షలు రాస్తున్నాడు. 17 ఏళ్ల వయస్సు కలిగిన కౌశిక్ కి ఊపిరితిత్తులు దెబ్బతిన్నాయని వారి తల్లిదండ్రులకు తెలియడంతో వారు గతంలోనే హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స అందించారు. ఊపిరితిత్తులు మార్పిడికి 50 లక్షలకు పైగా ఖర్చవుతుందని వైద్యులు చెప్పటంతో అంత స్థోమత లేని అతని తల్లిదండ్రులు, ఇంటికి తీసుకొచ్చి తాత్కాలిక







చికిత్స మాత్రమే చేయిస్తున్నారు. స్థానిక ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతూ ప్రస్తుతం ఆ విద్యార్థి కౌసిక్ పరీక్షలకు హాజరవుతున్నాడు. అనారోగ్యంతో ఉన్నా చదువుకోవాలన్న కౌసిక్ సంకల్పం ముందు.. ఆతని అనారోగ్యం కూడా చిన్నబోయింది.

## పదో తరగతి పరీక్షా కేంద్రాలకు స్క్వాడ్ అధికారి

### పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న స్క్వాడ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, మార్చి 18)

మండలంలో పదో తరగతి పరీక్షా కేంద్రాలను మార్కాపురం ఉపవిద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి స్క్వాడ్ అధికారిగా విచ్చేసి పదవ తరగతి పరీక్షల నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని త్రిపురాంతకం ఎ, త్రిపురాంతకం బి సెంటర్లు, గనపవరం ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ సెంటర్, దూపాడు గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ సెంటర్లను తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, విద్యార్థులు రాస్తున్న పరీక్షల పరిస్థితులు, ఇన్విజిలేటర్ల విధి నిర్వహణను సవివరంగా పరిశీలించారు. మండలంలోని మొత్తం 5 పరీక్షా కేంద్రాలలో 756 మంది విద్యార్థులకు గాను 751 మంది హాజరై పరీక్షలు రాశారు. పరీక్షల నిర్వహణ విధానంపై ఆయన పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తూ, మండలంలో పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ1 కె తులసి మల్లికార్జున నాయక్, ఎంఈఓ 2 టి రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 18)

మండలంలోని తిమ్మపాలెం, రావులకొల్లు గ్రామాలలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో బుధవారం లింగ నిర్ధారణ పరీక్షలపై అవగాహన కల్పించారు. అంగనవాడి టీచర్ లక్ష్మీ ప్రశాంతి మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని లింగ నిర్ధారణ పరీక్షలు చేసి చట్టాన్ని అతిక్రమించిన వారికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.10000 జరిమానా, వైద్యులు లింగనిద్ధారణ పరీక్షలు చేసినట్లయితే మూడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.50,000 జరిమానాతో పాటు, వైద్య ధృవీకరణ పత్రం రద్దు చేస్తారని తెలిపారు. బాల్య వివాహాలు నిషేధ చట్టం ప్రకారం 18 వేళ్ళలోపు ఆడపిల్లలకు, 21 ఏళ్ళ లోపు మగ పిల్లలకు వివాహం చేయటం చట్టరీత్యా నేరమని, బాల్యవివాహాలను ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ప్రోత్సహించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రవి, అంగన్వాడి టీచర్ బి శిరీష, కృష్ణవేణి, హైమావతి, నాయకులు పెద్ద తిరుపాలు ఆశా, చిన్నారి తల్లులు పాల్గొన్నారు.

## దివ్యాంగ్ శక్తి ప్రారంభించిన ఎరిక్షన్ బాబు దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణం








(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, మార్చి 18)

యర్రగొండపాలెం పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన దివ్యంగ్ శక్తి పథకాన్ని ఎరిక్షన్ బాబు పాల్గొని ప్రారంభించారు. దివ్యాంగులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు దివ్యాంగులతో కలిసి యర్రగొండపాలెం నుండి త్రిపురాంతకం వరకు బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఈ పథకం ద్వారా దివ్యాంగుల ఆనందాన్ని ఎరిక్షన్ బాబుతో వారు పంచుకున్నారు. అనంతరం ఎరిక్షన్ బాబు శ్రీ బాల త్రిపురసుందరి దేవి అమ్మవారి ఆలయంలో దివ్యాంగులతో కలిసి దర్శనం చేసుకున్నారు. దీంతో దివ్యాంగులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఏఎం ధనలక్ష్మి మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల వెంగల్‌రెడ్డి, అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి



















40%, అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాగులకు ప్రభుత్వం ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు తోడుగా వచ్చే వారికి 50 శాతం రాయితీ లభిస్తుందన్నారు. ఈ పథకం కింద ప్రకాశం జిల్లాలోని 27 మండలాల పరిధిలో ఉన్న 21,909 మంది దివ్యాంగులలో మహిళలతో పాటు పురుషులకు కూడా ఉచిత ప్రయాణం అందుబాటులోకి వస్తున్నట్లు చెప్పారు. అర్హులైన దివ్యాంగులందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. వైకల్య ధ్రువీకరణ కోసం పెండింగ్లో ఉన్న సదరం సర్టిఫికెట్లను కూడా త్వరగా ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఎంపీ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులందరికీ అవసరమైన ఉపకరణాలు ఇచ్చేందుకు మూడు కోట్ల రూపాయలు అవసరం అవుతాయని అధికారులు నివేదిక రూపొందించినట్లు ఎంపీ చెప్పారు. ఈ మేరకు వివిధ మార్గాలలో నిధులను సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆయన కోరారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగులలో ఆత్మస్థైర్యం నింపేలా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. దివ్యాంగులతో మూడు మార్గాలలో ఈ సమావేశం అనంతరం బస్టాండ్ నుంచి కొత్తపట్నం, సంతనూతలపాడు, టంగుటూరు మార్గాలలో దివ్యాంగులతో కలిసి ప్రత్యేక బస్సులలో కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే ప్రయాణించారు. టంగుటూరు మార్గంలో వెళ్లే బస్సులో కలెక్టర్, కొత్తపట్నం మార్గం లో వెళ్లే బస్సులో ఎంపీ, సంతనూతలపాడు మార్గంలో వెళ్లే బస్సులో ఎమ్మెల్యే విజయకుమార్ వెళ్లి, తిరిగి బస్టాండ్ వరకు వచ్చారు.

**కలెక్టరే... కండక్టర్ !! :** దివ్యాంగులతో కలిసి ప్రయాణిస్తున్న కలెక్టర్... ఆ బస్సులో కండక్టర్ గా మారిపోయారు. బస్సులోని దివ్యాంగులకు ఉచిత ప్రయాణ టికెట్లను కలెక్టరే ఇచ్చారు. ముఖ్యమంత్రి తమకు కల్పించిన ఈ సౌకర్యంపై దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. సంకేత భాషతో పాటు తెల్ల కాగితంపై రాసి తమ సంతోషం వ్యక్తం చేశారు.

**కలిసి భోజనం...** టంగుటూరు మార్గంలో ప్రయాణించిన బస్సులోని దివ్యాంగులకు తిరుగు ప్రయాణంలో ప్రకాశం భవనంలో కలెక్టర్ ప్రత్యేకంగా భోజనము ఏర్పాటు చేశారు. వారితో కలిసి ఆయన భోజనం చేశారు. వారి విద్య, ఇతర ఆసక్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో డిఆర్ఓ బి చిన ఓబులేసు, ఆర్‌టిసి ఆర్ ఎం సత్యనారాయణ, డిఎం శ్రీనివాసరావు, మద్దిపాడు మండల టీడీపీ సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్త, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగ శక్తి పథకాన్ని దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలి





దివ్యాంగులు సదరం సర్టిఫికేట్ నకలను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న పీహెచ్సీ బస్సు పాస్ లబ్ధిదారులందరూ గడువు ముగిసే తేదీ వరకు ప్రస్తుతం ఉన్న బస్సు పాసుల ఆధారంగా పై రాయితీ పొందేందుకు అనుమతించబడతారని ఆయన అన్నారు. చెల్లుబాటు అయ్యే బస్సు పాసులు చూపించినప్పుడు జీరో చార్జి టికెట్ లేదా 50% రాయితీ టికెట్ జారీ చేయబడుతుందని ఆయన తెలిపారు. దివ్యాంగ దరఖాస్తుదారులు వాట్సఅప్ ఆధారిత సేవ "మన మిత్ర" ద్వారా బస్ పాస్ సౌకర్యాన్ని కూడా పొందవచ్చన్నారు. పిడబ్ల్యుడి బస్సు పాస్ యొక్క చెల్లుబాటు తేదీ పూర్తయిన తర్వాత పాస్ హోల్డర్లకు కొత్త బస్ పాసులు జారీ చేయబడతాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని దివ్యాంగులందరూ వినియోగించుకోవాలని ఆయన అన్నారు. పథకాల అమలులో వచ్చే ఇబ్బందులను అధిగమించి ముందుకు వెళ్లాలని, బస్ స్టేషన్లను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేయాలని, సిబ్బంది అందరూ సక్రమంగా పని చేయాలని, బస్సుల్లో దివ్యాంగుల కొరకు ప్రత్యేక సీట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆర్టీసీ అధికారులకు తెలిపారు. బస్సులలో సీట్ల సర్దుబాటు విషయమై ఆర్టీసీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆయన అన్నారు. చీరాల నుండి తెనాలికి నేరుగా బస్సు సౌకర్యం లేదని, ఈ విషయమై పై స్థాయి అధికారులతో చర్చించి సమస్యను తీర్చుటకు చర్యలు తీసుకోవడమైనదని ఆయన అన్నారు. అదేవిధంగా బాపట్ల నుండి బెంగళూరు హైదరాబాద్ కు బస్సులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. దివ్యాంగ



శక్తి పథకం కొరకు ఏర్పాటు చేసిన బస్సును జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ వారి అధ్యక్షతన పసుపులేటి లక్ష్మీనారాయణ అనే దివ్యాంగునిచే పచ్చ జెండా ఊపించి బస్సు ప్రయాణమును, అదేవిధంగా బస్సుల్లోనికి దివ్యాంగుల ప్రవేశానికి దివ్యాంగునిచే పచ్చ రిబ్బన్ కత్తిరింపచేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ బస్సు ప్రయాణం ఆర్టీసీ బస్టాండ్ నుండి జిల్లెలమూడి గ్రామం వరకు సాగింది. ఈ ప్రయాణంలో జిల్లా కలెక్టర్ జీరో టికెట్టును దివ్యాంగునికి అందజేశారు. ఈ ప్రయాణంలో కలెక్టర్ దివ్యాంగుల యొక్క సమస్యలను, ఈ పథకం ద్వారా వారు పొందే లాభాన్ని, ఈ పథకాన్ని ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటారు, వారికి ఏ విధమైన సహాయ సహకారాలు కావలెనని ఆయన దివ్యాంగులను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగశక్తి పథక ప్రారంభోత్సవం అనంతరం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాలులో దివ్యాంగుల కొరకు ఏర్పాటు చేసిన విందులో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొని వారితో సహపంతి భోజనం చేశారు. వారితోపాటు జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, పరిపాలన అధికారి మల్లికార్జున్‌రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వారి వెంట బాపట్ల జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సిహెచ్ విమల, బాపట్ల ఎంపీడీవో బాబురావు, ఆర్టీసీ సిబ్బంది, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం భవనంలో పటిష్ట నిఘా..!



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)

జిల్లా పరిపాలన కేంద్రమైన ప్రకాశం భవనంలో పటిష్ట నిఘా వ్యవస్థను అధికారులు ఏర్పాటు చేశారు. ఇప్పటికే వివిధ కార్యాలయాలకు వెళ్లే మార్గాలలో సిసి కెమెరాలు ఉండగా, తాజాగా ప్రాంగణంలోని కదలికలను పరిశీలించే అత్యాధునిక సిసి కెమెరాను అమర్చారు. గ్రీవెన్స్ హాలుకు వెళ్లే మార్గ ముఖద్వారంలో పెట్టిన ఈ రొటేషన్ సిసి కెమెరా ద్వారా ప్రాంగణంలోని దూర ప్రాంతంలో జరిగే కదలికలను సైతం స్పష్టంగా చూడవచ్చని డిఆర్ఓ బి చిన ఓబులేసు తెలిపారు.


## బీచ్‌లను అందంగా, శుభ్రంగా ఉంచాలి




సిఆర్‌జెడ్ 2019 నిబంధన అనుసరించి బీచ్ ల వద్ద సాక్స్ ఏర్పాటుపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ ఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ప్రభుత్వం సాక్స్ ఏర్పాటు చేస్తుందా, స్థానిక సంస్థల ద్వారా ఏర్పాటు చేయడం వంటి అంశాలపై చర్చించారు. ప్రధానంగా బీచ్ ల వద్ద పర్యావరణం పరిరక్షించడం, కాలుష్యం నియంత్రించడం, ప్లాస్టిక్ వినియోగం నియంత్రించడం, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం చేపట్టడం, ఆహారం పరిశుభ్రంగా తయారుచేసి పర్యాటకులకు అందించడం, ప్రాథమిక చికిత్స వంటి మంచి సేవలు అందించే అంశాలపై వివరించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ అధికారి అలీఅస్గర్, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవీయతకు ప్రతిరూపం ఎమ్మెల్యే ఏలూరి పేదల బాధలో తోడుగా...

## సత్వర సహాయం అందించిన నాయకుడు
## సీఎంఆర్ఎఫ్ ద్వారా రెండు కుటుంబాలకు ఆర్థిక భరోసా
## ఆపద్బాంధవుడిగా నిలిచిన ఎమ్మెల్యే ఏలూరి



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మార్చి 18)

మండలంలోని పేద కుటుంబాల కష్టాలను అర్థం చేసుకుని, వారి ఆరోగ్య సమస్యలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మరోసారి తన మానవీయ కోణాన్ని చాటుకున్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రెండు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. మండలంలోని పెద్దగంజాం పంచాయతీ పరిధిలోని పల్లెపాలెం గ్రామానికి చెందిన దండుప్రోలు నాగరాజు మత్స్యకార కుటుంబానికి చెందిన పేద వ్యక్తి. రోజువారీ చేపల వేటతో జీవనం సాగించే ఆయనకు 12 ఏళ్ల కుమార్తె సుజాత తీవ్ర అనారోగ్యానికి గురైంది. వైద్య పరీక్షల్లో ఆమె గుండెలో రంధ్రం (హార్ట్ హోల్) ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, వెంటనే శస్త్ర చికిత్స అవసరమని విజయవాడ మణిపాల్ ఆసుపత్రి వైద్యులు సూచించారు. భారీ ఖర్చు వింటే ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్న కుటుంబం ఎమ్మెల్యే ఏలూరిని ఆశ్రయించగా, బాలిక పరిస్థితి చూసి చలించిపోయిన ఆయన వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2.50 లక్షలు మంజూరు చేయించారు. ఈ సహాయం బాలిక ప్రాణాలను కాపాడే దిశగా కీలకంగా మారింది. ఇక జీడిచెట్లపాలెం గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ జాలలక్ష్మి పసరతిత్తులో రాళ్ల సమస్యతో బాధపడుతూ శస్త్రచికిత్స అవసరమయ్యింది. కుటుంబం ఆర్థికంగా బలహీనంగా ఉండటంతో వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే ఏలూరి స్పందించి ద్వారా రూ.49,319 మంజూరు చేయించారు. ఈ సహాయం ద్వారా ఆమె చికిత్స పొందే అవకాశం లభించింది. ఈ రెండు ఘటనల్లోనూ బాధితుల ఆర్థిక పరిస్థితిని, వారి వృత్తి నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే ఏలూరి చూపిన చొరవ స్థానిక ప్రజల్లో ప్రశంసలు పొందుతోంది. అత్యవసర సమయంలో అండగా నిలిచిన ఎమ్మెల్యేకు దండుప్రోలు నాగరాజు, కొక్కిలిగడ్డ కుటుంబ సభ్యులు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## అన్న క్యాంటీన్‌లో ఎమ్మెల్యే కుమారుడు అవినాష్ పుట్టినరోజు వేడుకలు







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 18)

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పెద్ద కుమారుడు అవినాష్ పుట్టినరోజు వేడుకలను పట్టణంలోని అన్న క్యాంటీన్‌లో కందుకూరు ప్రీమియర్ లీగ్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ముందుగా టీమ్ సభ్యులు, టిడిపి నేతలు కలిసి కేక్ కట్ చేసి, అవినాష్ కు ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అవినాష్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, మరెన్నో పుట్టినరోజులు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఉదయంపూట పేదలకు ఉచితంగా అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ప్రీమియర్ లీగ్ కమిటీ సభ్యులు షేక్ జలీల్, కె చిరంజీవి, షేక్ రియాజ్, షేక్ మస్తాన్ వలి, షేక్ నాయబ్ రసూల్, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ మున్నా, నాయకులు కె కళ్యాణ్, మాలి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మార్చి 18)

దేశంలో ఏ రాష్ట్రంలో చేయలైనటువంటి విధంగా ఈ రాష్ట్రంలో దివ్యంగుల సంక్షేమం కోరకు అహర్నిశలు చిత్తశుద్ధితో పని చేస్తున్నటువంటి కూటమి ప్రభుత్వనికి ధన్యవాదాలు తెలుపుతున్న మని మండల సమఖ్య సభ్యులు తెలిపారు. బుధవారం మండల వెలుగు కార్యాలయంలో ఎపిఎమ్ సుబ్బారావు ముఖ్య అతిథిగా మండలం దివ్యాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో వడ్లమూడి వేణు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దివ్యాంగ్ శక్తి కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకీ పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సమఖ్య అధ్యక్షుడు వడ్లముడి వేణు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేప్పాటాక మా దివ్యాంగుల జీవితంల్లో వెలుగులు నిండాయని తెలిపారు. దివ్యంగులకు ఉచిత బస్సుతో ఆత్మస్థైర్యం, బ్యాక్ లాగ్ పోస్టులు రిలీజ్‌తో ఉపాధి, సదరం స్లాట్ అత్మవిశ్వాసం అన్నారు. కూటమి ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండల దివ్యంగుల అభివృద్ధికి పాటుపడుతున్న ఎపిఎం సుబ్బారావుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు వెంకటస్వామి, మాధవి, శ్రీలక్ష్మి, దివ్యాంగుల సమాఖ్య సభ్యులు సురేష్, చిట్టిబాబు, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలకు శ్రీ పరాభవ నామ సంవత్సర (ఉగాది) శుభాకాంక్షలు

**ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు**
**నూతన తెలుగు సంవత్సరాది సందర్భంగా**
**ప్రజలందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించిన జిల్లా ఎస్పీ**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)

ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు శ్రీ పరాభవ నామ సంవత్సరం (ఉగాది) శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన తెలుగు సంవత్సరాది సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలందరికీ అన్నీ శుభాలు కలగాలని, పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో ప్రశాంత జీవనం గడపాలన్నారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచులు (అనగా తీపి, పులుపు, లవణం, కారం, చేదు మరియు వగరు) వలె మన జీవితంలో కష్టసుఖాలు, మంచి,చెడులు, లాభనష్టాలు ఉంటాయని, వాటన్నిటినీ సంయమనంతో స్వీకరిస్తూ జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. ఉగాది పండుగను బంధుమిత్రులతో సాంప్రదాయబద్ధంగా సుఖసంతోషాలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మార్చి 18)

శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన తెలుగు సంవత్సరాన్ని ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఆధ్యాత్మిక భావంతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఐశ్వర్య సంపదలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరం ప్రతి ఇంటా ఆనందాలను నింపాలని, కుటుంబాల్లో సంతోషం వెల్లివిరియాలని కోరుకున్నారు. ముఖ్యంగా రైతులు పంటలతో సమృద్ధిగా ఉండాలని, వ్యవసాయ రంగం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. యువతకు మంచి అవకాశాలు లభించి, వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే ఏలూరి ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజంలో సౌభ్రాతృత్వం, సఖ్యత పెంపొందుతూ ప్రజలందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఉగాది పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త ఆరంభాలకు నాంది కావాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆకాంక్షించారు.

## జిల్లాలో గ్యాస్ కొరత లేదు 7338 సిలిండర్లు అందుబాటులో ఉన్నాయి



### గ్యాస్‌కు సంబంధించి వివరాలు తెలుసుకునేందుకు కంట్రోల్ రూమ్ నెం 9493247765
### డిఎస్ఓ జమీర్ బాషా

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 18)

గ్యాస్ సరఫరాపై కొన్ని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులు నమ్మవద్దని జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి జమీర్ బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 27 గ్యాస్ ఏజెన్సీలకు సంబంధించి ప్రత్యేక అధికారులు, అలాగే సంబంధిత డివిజనల్ స్థాయిలో పర్యవేక్షణాధికారులుగా నియమించమన్నారు. జిల్లా, డివిజనల్ స్థాయిలో కంట్రోల్ రూములను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అసత్య ప్రచారాలు నమ్మి వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వినియోగదారుల అవసరాలకు తగిన విధంగా యల్‌పిజి గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గ్యాస్ కంపెనీల ద్వారా సరఫరా సాధారణంగానే కొనసాగుతుందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్యాస్ కొరత వస్తుందనే ఉద్దేశంతో వెంట వెంటనే ఆన్లైన్లో గ్యాస్ బుకింగ్ చేయడానికి వెబ్ పోర్టల్ అనుమతించదని కేవలం పట్టణాలలో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాలలో45 రోజులు తర్వాత మాత్రమే గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని బుక్ చేసిన తర్వాత 7 రోజుల నుండి 9 రోజులలోగా వస్తున్నదని వినియోగదారులకు సూచించారు. గృహ అవసరాలు, సంక్షేమ వసతి గృహాలు, ఇతర అత్యవసర సేవలకు గ్యాస్ సరఫరాలో నిలుపుదల ఉండదని స్పష్టం చేశారు.అవసరానికి మించి గ్యాస్ సిలిండర్ల ను నిల్వ చేయడం లేదా కొనుగోలు చేయడం చేయరాదన్నారు. ప్రభుత్వం, జిల్లా పాలన యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తున్నాయన్నారు. ప్రజలు అపోహలను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలన్నారు. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లను (14.21కిలోల) వాణిజ్య అవసరాల కోసం తరలించిన, వినియోగించిన అట్టి వారి పై నిత్యావసరాల చట్టం 1955, ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్ఓ ఆ ప్రకటనలో తెలిపారు.

## కొత్తపట్నం సముద్ర తీర ప్రాంతాలను పరిశీలించిన ఎంపీ మాగుంట, కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే బీఎన్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)

కొత్తపట్నం మండల పరిధిలోని సముద్ర తీర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో భాగంగా బుధవారం ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్, ఎపి పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, అధికారులతో కలసి బోటులో పర్యటించడం జరిగింది. తొలుత వీరు కొత్తపట్నం నుండి సముద్రం వెంబడి వెహికల్స్‌లో బయలుదేరి గుండమాల బీచ్ వరకు ప్రయాణించడం జరిగింది. అనంతరం గుండమాల బీచ్ వద్ద బోటులో ఎక్కి గుండమాల బీచ్ నుండి తీర ప్రాంతాలను పరిశీలిస్తూ గుండాయపాలెం బీచ్ వరకు పర్యటించారు. సంబంధిత వివరాలను అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు.










## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన చిట్యాల వెంగల్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, మార్చి 18)



తెలుగు నూతన సంవత్సరాది శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా యర్రగొండపాలెం మండల టిడిపి అధ్యక్షులు చిట్యాల వెంగల్‌రెడ్డి యర్రగొండపాలెం మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పర్వదినాన్ని ప్రజలు ఆనందోత్సాహాలతో, సుఖ సంతోషాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. శుభకృత్ నామ సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో శుభాలను తీసుకురావాలని, ప్రజలంతా బాగుండాలన్నారు.

## కేజీవీబీ ప్రవేశలకు దరఖాస్తుల ఆహ్వానం

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మార్చి 18)

చిన్నగంజాం కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో 2026 -27 విద్యా సంవత్సరాలకు గాను ఆరో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం సుమంజిలి తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ 6వ తరగతి 40సీట్లు, ఇంటర్ 40 సీట్లు, 7, 9 తరగతుల్లో మిగిలిన ఒక్క సీటు భర్తీకోసం విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థినులు ఏప్రిల్ 1లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 7893454400, 8500565168 నెంబర్లును సంప్రదించాలని కోరారు.



## చెప్పులు కుట్టేవారికి గొడుగులు పంపిణీ







(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 18)
అంతర్జాతీయ క్రైస్తవ బోధకుడు క్రీస్తు పరిచర్యలో భాగంగా చెప్పులు కుట్టేవారికి గొడుగులు ఉచిత పంపిణి సహాయం చేశారు. పొదిలిలో చెప్పులు కుట్టుకునే వారికి లెక్చరర్స్ ఆధ్వర్యంలో గొడుగులు పంపిణి చేశారు. రోడ్డు పై , పుట్ పాత్ మీద చెప్పులు కుట్టే వారికి రానున్న వేసవిలో ఇవి బాగా ఉపయోగం. సాధారణ గొడుగుల కంటే పెద్ద పరిమాణంలో ఉండే గొడుగు, ముఖ్యంగా వర్షం లేదా ఎండ నుండి ఎక్కువ సంరక్షణ కొరకు, ఇది విండ్‌ప్రూఫ్ (గాలిని తట్టుకునేది), ప్రొటెక్షన్ (సూర్యరశ్మి నుంచి రక్షణ), మరియు ఆటోమేటిక్ ఓపెనింగ్ వంటి ఫీచర్లతో ఉంటుంది. ముఖ్యంగా ప్రయోజనాలు పెద్ద గొడుగు వలన పెద్దవిగాను , బలమైన గాలిని తట్టుకునేలా ఉంటాయి, ఇవి వ్యక్తులు మరియు వారి బ్యాగులను, వస్తువులను కూడా కవర్ చేస్తాయి. నీడ కోసం బలమైన గాలులకు విరిగిపోకుండా ఉంటాయి. యువీ ప్రొటెక్షన్ సూర్యుని హానికర కిరణాల నుండి రక్షణ కల్పిస్తాయి. ఆటోమేటిక్: బటన్ నొక్కితే వాటంతట అవే తెరుచుకుంటాయి. ఎస్వీకేపీ కామర్స్ లెక్చరర్ రమేష్ మాట్లాడుతూ రోడ్డుపై కూర్చునే వీరికి నీడ లేదు, పొదిలి ఆర్టీసీ బస్టాండ్ వద్ద, చిన్న బస్టాండ్, పాత బస్టాండ్ వద్ద ఉన్న దాత సహాయం ఉపయోగించుకున్న అందరు బాగుండాలని ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన వీరికి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ రాచపూడి స్వర్ణ బాబు, సాకం కాశిరెడ్డి, కామర్స్ కార్తీక్‌లు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు





(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, మార్చి 18)
శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మండల ప్రజలందరికీ బిసి నాయకుడు కంచర్ల ఏడుకొండలు, సచివాలయం1 మాజీ కన్వీనర్ నక్క గంగరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం నింపాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధి సాధించాలని, రైతులు, కార్మికులు, యువత అందరూ అభ్యున్నతి దిశగా ముందుకు సాగాలని కోరుకున్నారు. మండల ప్రజలు అందరూ ఐక్యంగా ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరికీ కొత్త ఆశలు, కొత్త అవకాశాలు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర ప్రజలకు, ప్రకాశం జిల్లా వాసులకు శ్రీ పరభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

**రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)
ఈ ఉగాది పండుగతో మీ జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ పరభవ నామ సంవత్సర ఉగాది పండగ మీకు శుభం కలిగించి అష్టైశ్వర్యాలు, భోగా భాగ్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటునట్లు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తెలిపారు. ప్రజలందరూ ఉగాది పండుగ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలియ చేశారు.

# దివ్యాంగుల కోసం... ఉచితబస్సు ప్రయాణం

**కందుకూరులో ప్రారంభించిన మీూా ఇంటూరి నాగేశ్వరరావు**
**– దివ్యాంగులతో కలిసి భోజనం – బస్సు ప్రయాణం**
**అర్హులకు ఇళ్లస్థలాలు అందిస్తామని ఇంటూరి హామీ**

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 18)
దివ్యాంగుల శక్తి పేరుతో, వారికి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టగా కందుకూరులో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించారు. స్థానిక ఆర్టీసీ డిపోలో జరిగిన కార్యక్రమంలో, దివ్యాంగులతో కలిసి భోజనం చేశారు. తమకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన కూటమి ప్రభుత్వానికి దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.11 లక్షల మందికి పైగా దివ్యాంగులకు, ఉచితంగా బస్సులో ప్రయాణించే సౌకర్యం కలిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, వైకల్యాన్ని బట్టి పింఛన్ మొత్తాన్ని పెంచిందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. తాత్కాలిక వైకల్యం ఉన్నవారికి 6వేలు, శాశ్వత వైకల్యం ఉన్నవారికి 15వేల రూపాయలు వంతుల పింఛన్ ఇస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కిందన్నారు. మొదటినుంచి దివ్యాంగుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు గారు పెద్ద మనసుతో ప్రేమాభిమానాలు చూపుతూనే ఉన్నారని ఎమ్మెల్యే చెప్పారు. అలాగే వారికి ఉచితంగా ట్రై సైకిళ్లు, ఆర్థికంగా ఎదిగేందుకు ప్రోత్సాహకాలను తమ ప్రభుత్వం అందిస్తోందన్నారు. నియోజకవర్గంలో అర్హులైన దివ్యాంగులకు త్వరలో ఇళ్లపట్టాలు అందిస్తామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. పేదల అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజల మనసులు గెలుచుకున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. స్త్రీశక్తి పథకం మహిళలకు ఎంతో ఉపయోగంగా ఉందని, రోడ్డు ప్రమాదాలు కూడా తగ్గాయని ఎమ్మెల్యే తెలిపారు. ఆర్టీసీ బస్సు ప్రయాణమే సురక్షితమని, ప్రతి ఒక్కరూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని ఎమ్మెల్యే కోరారు. నియోజవర్గంలో ఇప్పటివరకు 10 కోట్లకు పైగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు పేదలకు అందించామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వివరించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ ఆర్. శ్రీనివాసులు, కంట్రోలర్ ఇన్స్పెక్టర్ ప్రసాదు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, ఏపీఈడబ్ల్యూఐడి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, పార్టీ నేతలు రెబ్బవరపు మాల్యాద్రి, చుండూరి శ్రీను, రాయపాటి శ్రీను, పసుపులేటి రమణయ్య, కొత్తూరి వెంకట సుధాకర్, కోట కిషోర్, యర్రా ముసలయ్య, ఆర్టీసీ యూనియన్ నాయకులు మహేష్, శివ, సుబ్బారావు, రాజు, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.












## నేడు శ్రీ ప్రసన్న చెన్నకేశవస్వామి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)
ఒంగోలు నగరం కేశవస్వామిపేటలో వేంచేసియున్న శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో గురువారం ఉగాది పండుగ సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం జరుగును. కావున భక్తులు ఈ అవకాశం వినియోగించుకోవాలి అని కార్యనిర్వహణాధికారి రావెళ్ళ శివశంకర్ ప్రకటనలో తెలిపారు.





# పేద యువకుడికి ప్రాణదాతగా ముఖ్యమంత్రి సహాయనిధి

**లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు రూ.8 లక్షలు మంజూరు**
**ఎమ్మెల్యే ఏలూరి సిఫార్సుతో వేగంగా స్పందించిన సీఎం కార్యాలయం**
**రాజకీయాలకతీతంగా సేవాగుణాన్ని చాటిన ఎమ్మెల్యే ఏలూరి**
**ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞత తెలిపిన ఉమర్ కుటుంబం**





(షణ్ముఖ వెలుగు, మార్టూరు, మార్చి 18)
ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేద యువకుడికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలిచింది. ఆ యువకుడికి కొత్త జీవితం అందించే దిశగా కీలక సహాయం అందించింది. లివర్ వ్యాధితో బాధపడుతున్న 18 ఏళ్ల ఉమర్‌కు లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్స కోసం రూ. 8 లక్షల ఆర్థిక సహాయం మంజూరు కావడంతో కుటుంబంలో ఆశలు చిగురించాయి.మార్టూరు పట్టణానికి చెందిన షేక్ పోలీస్ బాజీ టైలరింగ్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆయన కుమారుడు ఉమర్ కొద్దిరోజులుగా తీవ్రమైన లివర్ వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రి పాలయ్యాడు. వైద్యులు అత్యవసరంగా లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాలని సూచించగా, లక్షల రూపాయల వ్యయం భరించే స్థోమత లేక కుటుంబం తీవ్ర ఆందోళనలో పడింది. ఈ పరిస్థితిని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, వైద్యులతో నేరుగా మాట్లాడి ఉమర్‌కు తక్షణ చికిత్స అందేలా చర్యలు ప్రారంభించారు. అదే సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం పొందేలా తన క్యాంపు కార్యాలయ ప్రతినిధులు కి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం అత్యంత వేగంగా స్పందించి, లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్స కోసం రూ.8 లక్షల సీఎంఆర్ఎఫ్ నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు విడుదలైన చెక్కును స్థానిక నాయకులు లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. రోజువారీ ఆదాయంపై ఆధారపడే ఈ పేద కుటుంబానికి ఈ సహాయం ప్రాణదాతగా మారింది. అవసర సమయంలో స్పందించి, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సేవాభావాన్ని ప్రజలు అభినందిస్తున్నారు. తమ కుమారుడి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు వచ్చిన ఎమ్మెల్యేకు ఉమర్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేద ముస్లిం కుటుంబాలకు సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ రంజాన్ తోఫా పంపిణీ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభాస్ భారతీయులు, దాతల సహకారంతో నగరంలోని 200 మంది అత్యంత నిరుపేద ముస్లిం కుటుంబాలకు సుమారు రూ.3 లక్షల విలువైన నిత్యవసర సరుకులను (రంజాన్ తోఫా) బుధవారం పంపిణీ చేశారు. ఒంగోలు నగరంలోని సుమారు 18 ప్రాంతాల్లో సర్వే నిర్వహించి, నిజంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను గుర్తించి వారికి ఈ సాయం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ, ట్రస్ట్ చైర్ పర్సన్ షేక్ షహనాజ్, గౌరవ సలహాదారులు మండవ సుబ్బారావు, ఎస్ఎమ్ఎస్ ఫ్రూట్స్ అధినేత మెహబూబ్ భాష తమ చేతుల మీదుగా ప్రారంభించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ రంజాన్ అంటేనే త్యాగానికి, దాన గుణానికి ప్రతీక. పవిత్రమైన ఈ నెలలో తోటి సోదరుల ఆకలి తీర్చడం మా బాధ్యతగా భావిస్తున్నామన్నారు. అందుకే నగరంలోని 18 ఏరియాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాగా ఇబ్బంది పడుతున్న 200 కుటుంబాలను ఎంపిక చేసి ఈ రంజాన్ తోఫా ను అందజేశాము. భవిష్యత్తులోనూ సూర్య శ్రీ ట్రస్ట్ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని చేపడుతుంది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరీ సర్దార్ భాష, జనసేవ శ్రీనివాస్, మేడిశెట్టి వెంకట సుబ్బారావు, ఇతర ట్రస్ట్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు. అత్యంత పారదర్శకంగా, నిరుపేదలను గుర్తించి సాయం చేసినందుకు స్థానికులు ట్రస్ట్ సభ్యులను అభినందనలతో ముంచెత్తారు.

# 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మార్చి 18)
తర్లుపాడు మండలంలోని తుమ్మలచెరువులో గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను బుధవారం జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల జరుగుతున్న తీరు, ఏర్పాట్లు, మొదల అంశాలను అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు.ఈ రోజు ప్రశ్న పత్రంఎలా ఉందంటూ విద్యార్థు లనుఆరా తీశారు. దీని పై వారు జాయింట్ కలెక్టర్ కు సంతృప్తికరముగా సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు ఎస్ఐ బ్రహ్మనాయుడు, ఇతర పాఠశాల సిబ్బంది ఉన్నారు.

**రైతులకు ప్రభుత్వ పథకాలను క్షుణ్ణంగా తెలియ జేయండి : జేసీ శ్రీనివాసులు**

అనంతరం తుమ్మలచెరువు గ్రామంలో ఆగి రైతులతో మాట్లాడారు.ప్రభుత్వ పథకాలు ఎలా అందుతున్నాయి అంటూవారిని అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ పథకాలు అన్ని క్షుణ్ణంగా తెలియ జేయాలని అధికారు లను ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయం పై ప్రజలకు అవగా హన కల్పించాలని తెలిపారు. సబ్సిడీ పథకాలు, గిట్టు బాటుధరలు, పంటల కొనుగోలు కేంద్రాల పై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా రెవెన్యూ సంస్థల పరిష్కారాన్ని సైతం స్వరాజ్ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈయన వెంట గ్రామ విఆర్ఓ ఏరువా కాశి విశ్వేశ్వరరెడ్డి, రైతులు, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఇంటూరి చేతుల మీదుగా రంజాన్ తోఫా పంపిణీ
# అర్హులైన ముస్లింలందరికీ త్వరలో ఇళ్లస్థలాలు అందిస్తాం

**కందుకూరులో షాదీఖానా ఏర్పాటు చేసే బాధ్యతనాది**
**కూటమి ప్రభుత్వంలో ముస్లింల అభివృద్ధికి ప్రాధాన్యత**
**ఎమ్మెల్యే ఇంటూరి**







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 18)

కందుకూరు పట్టణంలోని పేదలకు త్వరలో ఇళ్లస్థలాలు అందిస్తామని, పేద ముస్లిం కుటుంబాలకు అందులో మొదటిప్రాధాన్యత ఉంటుందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా, పట్టణంలోని 150 మంది పేద ముస్లింలకు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా బుధవారం రంజాన్ తోఫా అందించారు. మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ షేక్ సలాం సొంత ఖర్చుతో సరుకులు అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ముస్లిం కుటుంబాలలో చాలామందికి సొంతగా ఇళ్లులేవని, కనీసం స్థలాలు లేని వారు చాలామంది ఉన్నారని నాగేశ్వరరావు అన్నారు. అలాంటి వారందరికీ త్వరలో తప్పక సహాయం అందుతుందని చెప్పారు. పట్టణంలో షాదీ ఖానా భవనాన్ని తప్పక నిర్మిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇమామ్, మౌజంలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.90 కోట్లు విడుదల చేశారని, తాజాగా మరో రూ.45 కోట్లు ఇచ్చారని గుర్తు చేశారు. ముస్లింల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. డబ్బు ఎంతో మంది దగ్గర ఉన్నప్పటికీ, సేవ చేయాలన్న ఆలోచన, దానగుణం కొద్దిమందిలో మాత్రమే ఉంటుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. ప్రతి ఒక్కరూ రంజాన్ పండుగ జరుపుకోవాలన్న మంచి ఆలోచనతో, పేదలకు తోఫా అందిస్తున్న సలాంను అల్లాహ్ చల్లగా చూడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లింలందరికీ ఆయన ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మత పెద్దలు రియాజ్ మౌలానా, ఫైరోజ్ మౌలానా, ముజీబ్ మౌలానా, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, ఏపీఈడబ్ల్యూఐడి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి సలాం, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, పార్టీ నేతలు జియావుద్దీన్, ఫిరోజ్, ఖలీల్, బాషా, వలీ, వడ్డేళ్ల రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## స్వీట్స్ యూనిట్‌తో నెలకు రూ.25 వేల ఆదాయం

**స్వయం ఉపాధిలో బేబీ అచ్యుత కుమారి**




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 18)

జిల్లాలోని భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన గమిణి బేబీ అచ్యుత కుమారి (భర్త రఘువరావు) చందన గ్రామ సంఘం పరిధిలోని శ్రీ గోపీకృష్ణ పొదుపు గ్రూపు సభ్యురాలు. స్వయం సహాయక సంఘం ద్వారా బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ.2,00,000 రుణం, స్త్రీనిధి ద్వారా రూ.50,000 రుణం పొందారు. అదనంగా బ్యాంకు రుణం ద్వారా లభించిన సహాయంతో 2017 సంవత్సరంలో స్వీట్స్ తయారీ యూనిట్‌ను ప్రారంభించారు. ప్రారంభంలో రూ.25,000 పెట్టుబడితో మొదలైన ఈ వ్యాపారం ప్రస్తుతం రూ.2,50,000 పెట్టుబడితో అభివృద్ధి చెందింది. ఈ యూనిట్ ద్వారా వివిధ రకాల స్వీట్స్, తినుబండారాలు మరియు పాల ఉత్పత్తులతో తయారుచేసే పదార్థాలను తయారు చేసి విక్రయిస్తున్నారు. వెల్లటూరు గ్రామంతో పాటు సమీప గ్రామాల ప్రజలకు శుభకార్యాల సందర్భంగా ఆర్డర్‌పై స్వీట్స్ తయారు చేసి అందిస్తున్నారు. ఈ వ్యాపారం ద్వారా ఆమె నెలకు సుమారు రూ.25,000 నుండి రూ.30,000 వరకు ఆదాయం పొందుతున్నారు. అంతేకాక తనతో పాటు మరో మహిళకు కూడా ఉపాధి కల్పిస్తూ కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకున్నారు. స్వయం ఉపాధి ద్వారా ఎదుగుతూ సామాజిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ గ్రామంలో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. భవిష్యత్తులో పాల ఉత్పత్తులతో తయారయ్యే స్వీట్స్‌పై మరింత దృష్టి పెట్టి వ్యాపారాన్ని విస్తరించాలని ఆమె లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే మరికొంతమంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తన సంకల్పంగా తెలిపారు.

## శ్రీ పరాభవ నామ ఉగాది శుభాకాంక్షలు

**ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు**




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)

నూతన తెలుగు సంవత్సరం ప్రారంభానికి చిహ్నంగా జరుపుకొనే తెలుగువారి మొదటి పండుగ ఉగాది. నూతన తెలుగు సంవత్సరాది, చైత్రమాసం, పాడ్యమి తిథి, శుక్లపక్షం అన్నీ ఈ పండుగతోనే వస్తాయి. సృష్టి కర్త బ్రహ్మ దేవుడు ఈ రోజు నుంచే సృష్టిని ప్రారంభించినట్లు పురాణాలు తెలియజేస్తున్నాయి. జీవితంలో కష్ట నష్టాలు సంతోషాలు తప్పక ఉంటాయని అన్నిటినీ స్వీకరించాలనేదే ఉగాది పచ్చడి సందేశం. ఈ ఉగాది జిల్లా ప్రజలకు శ్రీ పరాభవ నామ సంవత్సరమంతా సుఖ సంతోషాలు అందించాలని కోరుకుంటున్నాము. ఈ శ్రీ పరాభవ నామ ఉగాది పండుగను పంచాంగ శ్రవణం తదితర సాంప్రదాయ కార్యక్రమాలతో మరియు మంచి క్రొత్త లక్ష్యాలతో సంతోషంగా జరుపుకోవాలని కోరుచూ జిల్లా ప్రజలందరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేయుచున్నాము.

## ఏపీఐఐసీ ద్వారా సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల పార్కుల నిర్మాణం వేగంగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 18)

ఏపీఐఐసీ ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పార్కుల నిర్మాణం వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. బాపట్ల జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులపై సంబంధిత శాఖల అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఎంఎస్ఎంఈ పార్కుల నిర్మాణంతోనే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించడానికి వీలవుతుందని కలెక్టర్ చెప్పారు. నేపథ్యంలో నిజాంపట్నం, వేటపాలెం, అమర్తలూరు, పర్చూరు, బాపట్ల మండలాలలో ఎం.ఎస్.ఎం.ఇ పార్కుల నిర్మాణం చేపట్టాలన్నారు. భూముల కేటాయింపు, ఏజెన్సీల ఒప్పందాలు శరవేగంగా జరగాలన్నారు. పార్కుల అభివృద్ధి లక్ష్యంతో అధికారులు పనిచేయాలన్నారు. పర్చూరు మండలంలో స్థలం కేటాయింపులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉత్పత్తి రంగాలకు వేదికగా పార్కులు నిర్మించాలన్నారు. సూర్యలంక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి అటవీ పరిరక్షణ చట్టం అనుసరించి అనుమతులు పొందాలని కలెక్టర్ చెప్పారు. సూర్యలంక అభివృద్ధిలో భాగంగా 90 సెంట్లు అటవీ భూమల కేటాయింపులపై వచ్చిన అభ్యంతరాలను పునఃపరిశీలించాలన్నారు. అభివృద్ధి కొరకు అటవీ భూములను వినియోగించుకోవాలంటే పరివేష్ పోర్టల్ లో సంబంధితశాఖ అధికారులు దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఫారెస్ట్ కన్జర్వేటర్ చట్టం 1927 ప్రకారం ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. అటవీ పరిరక్షణ చట్టం అనుసరించి ప్రభుత్వం అనుమతులు పొందడంపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహారావు, పర్యాటక శాఖ అధికారి అలీఅస్గర్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ వై రామకృష్ణ, జిల్లా అటవీశాఖ అధికారి రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత ప్రయాణం దివ్యాంగులకు వరం

**జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు**








(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 18)

ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం దివ్యాశీగులకు వరమని జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఆవరణలో దివ్యాంగ శక్తి (దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం) పథకాన్ని ఆయన ప్రారంభించా రు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 40 శాతం వికలాంగత్వం ఉన్న వారందరూ ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం చేయవచ్చని తెలిపారు. ఈ పథకం ద్వారా జిల్లాలో 18వేల మంది దివ్యాంగులకు ప్రయోజనం చేకూర నుందని వివరించా రు. నకిలీ సర్టిఫికెట్లు ఉన్న వారినిగుర్తించి వారికి ఉచిత ప్రయా ణాన్ని రద్దు చేస్తామ న్నారు. రాబోయే రోజుల్లో దివ్యాంగు లకు ఇంటి స్థలాల మంజూరుకు చర్యలు తీసుకుంటామనిఅయన వారికి భరోసా ఇచ్చారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో మొత్తం 12.72 లక్షల మంది దివ్యాంగులకు ఉచిత ప్రయాణం ప్రభుత్వం కల్పిస్తుంద ని తెలిపారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు దివ్యంగులతో కలిసి జాయింట్ కలెక్టర్ బస్సులో ప్రయాణం చేశారు. అక్కడ వారి తో కలసి భోజనం చేసి వారిని సంతృప్తి పరిచారు. ఈ కార్యక్ర మంలో ఆర్టీసీ డిఎం లావణ్య, ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకట్‌రెడ్డి, తెదేపా నాయకులు కె బాల వెంకట రమణ, టి సత్యనారాయణ, వి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అరెస్టుకు ఖండన




(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 18)

అక్రమ కేసులో నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్న మాజీ కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు, కందుకూరు నియోజకవర్గ పరిశీలకులు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అరెస్టును మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఇసుక మట్టి దందాలను జిల్లాలో ప్రశ్నిస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మీద కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తూ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. కూటమి నాయకుల అవినీతి, అక్రమాలను, ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయడంతో పాటు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని అన్నారు. చంద్రబాబునాయుడు పాలనలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మీద అక్రమ కేసులు, తప్పుడు సెక్షన్‌లు ఎలా పెట్టాలో ఏ విధంగా ఫిర్యాదు చేయాలో పైనుండే డైరెక్షన్ ఇస్తున్నారని విమర్శించారు. టిడిపి నేతలు, కూటమి నాయకులు చేస్తున్న ఆకృత్యాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. బాధ్యత కలిగిన ఎంపీ స్థానంలో ఉండి మార్గదర్శిగా ఉండవలసిన మహేష్ యాదవ్ డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డితే మహేష్ యాదవ్ మీద చర్యలు తీసుకోకుండా షోకాజ్ నోటీసులు ఇచ్చి, సస్పెండ్ చేస్తున్నట్టు చేతులు దులుపుకుంటున్నారు కూటమి నాయకులు అని ధ్వజమెత్తారు. సత్యనారాయణరెడ్డి మీద జరిగిన దాడి, ఆయన మీద నమోదు చేసిన అక్రమ కేసులను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆయనపై బనాయించిన కేసులను కూడా బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నానని తెలిపారు.

## అనాథరైజ్‌డ్ క్రాస్ రోడ్‌లలో ప్రమాదాల నివారణకు చర్యలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)



ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఉత్తర్వుల మేరకు బుధవారం ఒంగోలు ట్రాఫిక్ సీఐ, సిబ్బంది సౌత్ బై పాస్ జంక్షన్ నుండి వీఎంపాలెం జంక్షన్ వరకు ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టారు, అందులో భాగంగా అనాథరైజ్‌డ్ క్రాస్ రోడ్ క్రాసింగ్స్‌లలో వాహనదారులు రోడ్డు క్రాస్ చేయకుండా ఉండేందుకు జేసీబీ, క్రేన్ ద్వారా డివైడర్ మధ్యలో గుంతలు తవ్వించడం, సిమెంట్ బెరికేడ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. డివైడర్ మధ్యలో గల చిల్ల చెట్లు తొలగించి మట్టికుప్పలను చదును చేసినట్లు ఒంగోలు ట్రాఫిక్ సీఐ జగదీష్ తెలిపారు.






## ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మార్చి 18)


తర్లుపాడు మండల కేంద్రంలో కేవిఆర్ పాలి క్లినిక్ జి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యం తో ఉచిత కంటి వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 90 మందికి పరీక్షలు నిర్వహించగా 25 మందికి ఉచిత శస్త్ర చికిత్స లు చేసి ఉచితంగా మందులు అందజేసారు.

వెలుగు

ePaper
www.shanmukhavelugu.com




# ప్రముఖ సినీ నటుడు అజయ్ ఘోష్‌కు కుర్రా కోటి సూర్యమ్మ స్మారక కళా జీవిత సాఫల్య పురస్కారం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)

శ్రీ కృష్ణదేవరాయ సాహిత్య సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కళాక్షేత్రంలో శ్రీ పరాభవ నామ ఉగాది కవితా మహోత్సవ వేడుకలు బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. తొలుత జరిగిన పంచాంగ శ్రవణంలో రాశి ఫలాలు, దేశ భవిష్యత్తును గూర్చి ఆగమ వేద పండితులు పరాంకుశం కేశవాచార్యులు సంపూర్ణంగా విశ్లేషించారు. అనంతరం బాలనాగమ్మ నాటికలోని తిప్పడు లచ్చి హాస్య సంవాదం ను అంగలకుర్తి ప్రసాద్ బృందం ఆసాంతం రక్తి కట్టించింది. చందు డాన్స్ అకాడమీ కి చెందిన చిన్నారుల బృందం శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదుపరి ప్రముఖ కవి గాదంశెట్టి శ్రీనివాసులు వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ ఉగాది పురస్కారాల ప్రదానోత్సవ సభకు సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు అధ్యక్షత వహించి ఉగాది ప్రాశస్త్యాన్ని, సంస్థ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా పుష్ప చిత్ర పతి నాయకుడు ప్రముఖ నటుడు అజయ్ ఘోష్ కు ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి చేతులమీదుగా కుర్రా కోటి సూర్యమ్మ స్మారక కళా జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల సేవలు వెలకట్టలేనివని, వారు గతించినా, వారి పేరు జన హృదయాలలో శాశ్వతంగా నిలిచేలా, వారి పేరుతో సమాజానికి, కళలకు, వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన వారిని ప్రోత్సహిస్తూ వారిని గౌరవించాలని, అందుకు కుర్రా ప్రసాద్ బాబుని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన అన్నారు. పురస్కార గ్రహీత అజయ్ ఘోష్ మాట్లాడుతూ ప్రస్తుతం చిత్ర సీమలో బిజీగా ఉన్నా ఒంగోలు వీధుల్లో మీలో ఒకడిగా అతి సామాన్యుడిగా తిరిగిన తనను ఈ జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సహజత్వానికి దగ్గరగా ఉండే లా నా స్నేహితుల వల్ల ఈ స్థాయికి ఎదిగానని తెలిపారు. తదుపరి శ్రీ పరాభవ నామ ఉగాది ప్రతిభా పురస్కారాలను ఆధ్యాత్మిక, వ్యవసాయ, సాహిత్య, నాటక, సాంస్కృతిక, సేవా రంగాలలో విశేషంగా కృషి చేస్తున్న అళహరి చెంచలరావు, స్వర్ణ శ్రీనివాసులు, కప్పగంతు జయరామయ్య, కొంజేటి వెంకట సురేష్‌బాబు, వాకా సంజీవరెడ్డి, మిట్నసల శాంతారావు, షేక్ ఇఫ్తేకర్, కనమర్లపూడి సావిత్రి, బత్తుల అంకిత, తదితరులకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ గంగాడ సుజాత, వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై నాగరాజు, శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానం అధ్యక్షులు తూము సుబ్బారావు, సివియన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ అధ్యక్షులు ఈదుపల్లి గురునాధరావు నాగభైరవ కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ ఆదినారాయణ, నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ, కళామిత్రమండలి అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొల్లా మధు, వివిధ రంగాల ప్రతినిధులు జక్కా సాయిబాబు, సంగా తిరుపతిరావు, మిడసల మల్లికార్జునరావు, పెంట్యాల సుబ్బారావు, అడుసుమల్లి వెంకటరావు, మద్దులూరి వెంకట సుబ్బారావు, కోవెలకుంట బాలుకోటయ్య, పి గోవర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు

### వెల్లటూరు 'రైతన్న మీకోసం' వారోత్సవాల్లో పాల్గొన్న జీవి

### రైతులతో ముచ్చటిస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించిన చీఫ్ విప్





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 18)




రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా బుధవారం బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో జరిగిన వారోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ జీవి ఆంజనేయులు పాల్గొని పర్యటించారు. గ్రామంలోని రైతు సేవా కేంద్రాల పరిధిలో ఉన్న రైతుల ఇళ్లకు వెళ్లి ఆయన స్వయంగా మాట్లాడారు. రైతులతో ముచ్చటిస్తూ కూటమి ప్రభుత్వం రైతాంగం కోసం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పథకాలు రైతులకు ఏ విధంగా అందుతున్నాయో రైతులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అన్నదాతల ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, రైతులకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పెట్టుబడి సాయం అన్నదాత సుఖీభవ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైసిపి పాలనలో రైతాంగానికి తీవ్ర అన్యాయం చేశారని, పశుసంవర్ధక రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, రోగదిర్ధారణ లేకపోవడం వల్ల పశు సంపద దెబ్బతిన్నదని ఆరోపించారు. నేడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో వైసీపీలో వణుకు మొదలైందని, నిరాధారమైన ఆరోపణలతో రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం పంట కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తుందన్నారు. పల్నాడు జిల్లాను అగ్రికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు నాయుడు అన్ని విధాల సహకరిస్తున్నారని, వినుకొండ ప్రాంత రైతులు ఉద్యాన పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, పశు సంవర్ధకశాఖ అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు

### దివ్యాంగుల గౌరవాన్ని పెంచిన కూటమి ప్రభుత్వం

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 18)





రాష్ట్ర ప్రభుత్వం ఉగాది కానుకగా "దివ్యాంగ శక్తి" పథకాన్ని ప్రారంభించింది. వినుకొండ ఆర్టీసీ బస్టాండ్ లో జరిగిన "దివ్యాంగ శక్తి" కార్యక్రమాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను మాత్రమే కాకుండా, ఇప్పటివరకు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చే విధంగా కృషి చేస్తున్నదని తెలిపారు. ఉగాది కానుకగా ప్రారంభమైన 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా సుమారు 12.76 లక్షల మంది దివ్యాంగులు మరియు వారి సహాయకులు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించగలుగుతారని ఆంజనేయులు తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ ప్రయాణానికి రూ. 207 కోట్ల సబ్సిడీ భారం ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 3వేలుగా ఉన్న దివ్యాంగుల పెన్షన్‌ను రూ. 6,000కు పెంచడం, పూర్తిస్థాయి వైకల్యంతో బాధపడుతున్నవారికి నెలకు రూ. 15,000 పెన్షన్ అందించడం గొప్ప విషయం అన్నారు. వైద్య సేవలు, ఉద్యోగాలు, ఇతర అవసరాల కోసం సులభం గా, ఉచితంగా రాకపోకలు కల్పించడం వంటి చర్యలు దివ్యాంగుల స్వావలంబనకు పెద్ద మద్దతు అందిస్తాయని జీవి స్పష్టం చేశారు. ఈ నిర్ణయాలు దివ్యాంగుల కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడంలో




కీలకంగా ఉంటాయని ఆయన చెప్పారు. అనంతరం జీవి ఆంజనేయులు దివ్యాంగులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి, వారి సమస్యలు, అభిప్రాయాలు విన్నారు. విభిన్న ప్రతిభావంతులు తమ అభిప్రాయాలను జీవితో పంచుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయానికి దివ్యాంగులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయం వద్ద దివ్యాంగులు తమకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ , దిశా వారి ఆదేశాల మేరకు, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారు ఒంగోలు లోని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆఫీస్ నందు పి.ఎల్. హెచ్.ఐవి నెట్వర్క్ కోఆర్డినేషన్ , ఫెసిలిటేషన్ మీటింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా లోకల్ డోనార్స్ సహకారంతో పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన క్లస్టర్ ప్రోగ్రాం ఆఫీసర్ కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ విధిగా మందులు మింగడంతో పాటు తగిన పౌష్ఠికాహారం తీసుకోవడం ద్వారా జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకోవచ్చని తెలిపారు. పిపిఎన్ నెట్ సుజాత మాట్లాడుతూ లింక్ వర్కర్ ప్రోగ్రాం గురించి వారు అందిస్తున్న సేవల గురించి తెలియజేస్తూ హెచ్ఐవితో జీవిస్తున్న వారిని చిన్న చూపు, వివక్షతకు గురి చేయకూడదని వారిని ప్రేమతో ఆదరించాలని తెలిపారు. అలాగే దిశా నుండి సిఎస్ఓ సాయి మాట్లాడుతూ హెచ్ఐవితో జీవిస్తున్న వారికి పౌష్టికాహారం అందించడం అభినందనీయమని తెలియజేశారు. వివిధ డోనర్స్ నుండి కలెక్ట్ చేశామని అలాగే డోనర్స్ సహాయంతో సేకరించిన పౌష్టికాహారాన్ని 10 మందికి హెచ్ఐవి తో జీవిస్తున్న వారికి పంపిణీ చేశారు. అలాగే వచ్చిన వారికి టిఫిన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దిశా నుండి సిఎస్ఓ సాయి, సిపివో కిరణ్ కుమార్‌రెడ్డి, నెట్ వర్క్ సుజాత, గ్రో టీఐపియం భాషా, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ జిల్లా రిసోర్స్ పర్సన్ గాలి స్వరూప్ కుమార్, టీఐ నుండి ఔట్ రీచ్ వర్కర్స్, జోనల్ సూపర్వైజర్ అనిల్ కుమార్, భాస్కర్, లింక్ వర్కర్స్, పిఎల్‌హెచ్ఐవి కమ్యూనిటీ వారు పాల్గొన్నారు.

## 20 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ






(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 18)

ఈ పవిత్ర రమాదాన్ పండుగ మీ జీవితంలో శాంతి, సంతోషం, ఆరోగ్యం నింపాలి. మీరు, మీ కుటుంబానికి ఆనందంతో నిండిన రోజులు కలగాలి అని పామూరు పట్టణ ముస్లిం నాయకులు షేక్ ఖాదర్‌బాష ఆ భగవంతున్ని ప్రార్ధించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని నిరుపేద 20 ముస్లిం కుటుంబాలకు తన వంతు సహకారంగా అల్లాహ్ దయతో కుటుంబ సభ్యులు ప్రోత్యాహంతో నిత్య అవసర సరుకులు, చీరలు పంపిణి చేసారు.

## పది పరీక్షలకు 403 విద్యార్థులు హాజరు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మార్చి 18)

పదో తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా బుధవారం మండలంలోని కడవకుదురు, చిన్నగంజాం జెడ్పీ హైస్కూలు కేంద్రల నందు రెగ్యులర్, ప్రైవేటు విభాగాల్లో 406 విద్యార్థులకు గాను 403 మంది హాజరయ్యారు. చిన్నగంజాం జెడ్పీ హైస్కూలు కేంద్రం నందు 261 మంది విద్యార్థులకు గాను ఇద్దరూ గైర్హాజరు అయ్యరని పరిక్ష సూపరింటెండెంట్ ఉమామహేశ్వరరావు తెలిపారు. కడవకుదురు జెడ్పీ హైస్కూలు కేంద్రంలో 145 విద్యార్థులకు ఒక్క విద్యార్థి గైర్హాజరైనట్లు పరీక్ష సూపరింటిండెంట్ అంజియ్య తెలిపారు. మండలంలోని రెండు పరీక్ష కేంద్రాలను మండల తహాశీల్దార్ జె ప్రభాకరరావు తనిఖీ చేశారు. ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు లేకుండా, నిబంధనలను పాటిస్తూ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి
# వాట్సాప్ సేవల పై ప్రజలకు అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్






(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 18)

జిల్లాలో గృహ నిర్మాణాలకు సంబందించి గృహ నిర్మాణ సంస్థ అధికారులు ముమ్మరంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని న్యూ విసి హాల్ నందు డిపిఓ గృహ నిర్మాణ సంస్థ పిడిలతో కలసి గృహ నిర్మాణాలు, యూనిఫైడ్ సర్వే, వాట్సాప్ సేవలు, ఆస్తి, ఇంటి పన్ను వసూలు వంటి అంశాల పై గృహ నిర్మాణ, శాఖ ఏఈలు, డీఈలు, యంపిడిఓలు, పంచాయతీ సెక్రటిరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణాలకు సంబందించి గృహ నిర్మాణ సంస్థ అధికారులు ముమ్మరంగా పని చేయాలని ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న గృహ నిర్మాణ పనులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే లేదా సలహాలు సూచనలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని గృహ నిర్మాణ శాఖ అధికారులు ఆదేశించారు. గృహ నిర్మాణంతో పాటు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. డ్వాక్రా సంఘాల నుండి గృహాలు నిర్మించుకునే మహిళలకు రుణాలు మంజూరు చేయించాలని, జిల్లాలో 7419 మహిళలకు సంఘాల ద్వారా రుణాలు ఇప్పిస్తే అవి పురోగతిలోకి వస్తాయని,గృహ నిర్మాణ శాఖ పీడిన ఆదేశించారు. ప్రతి మండలంలో జరుగుతున్న యూనిపేడ్ సర్వే కి సంబందించి ప్రతిరోజు 1000 కుటుంబాలను సర్వే చేయాలన్నారు. వాట్సాప్ సర్వీసులు పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, వాట్సాప్ సేవల పై అధికారులు ఫోకస్ పెట్టాలన్నారు. వాట్సాప్ సర్వీసులలో జిల్లా టాప్ త్రీ లో ఉండాలని, ఆ విధంగా ప్రజలకు వాట్సాప్ సేవల వినియోగం పై అవగాహన కల్పించుటకు పోస్టర్స్ తయారు చేసి జిల్లా కలెక్టరేట్, ఆర్‌డిఓ ఆఫీసులోను, మండల తహశీల్దార్, ఎంపీడీఓ ఆఫీసులతో పాటుగా పంచాయతీరాజ్ కార్యాలయాల్లో పోస్టర్స్ పెట్టి ఫోటోలు తీసి పంపించాలన్నారు. ఆస్తి ఇంటి పన్ను వసూళ్లకు సంబంధించి ప్రతి రోజు మండలంలో రూ.4 లక్షలు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ విసి హాల్ నుండి జిల్లా పంచాయతీ అధికారి యల్ ప్రభాకర్‌రావు, గృహ నిర్మాణ సంస్థ పి డి వెంకటేశ్వరావు, డియల్‌డిఓ విజయలక్ష్మి, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, వివిధ మండలాల నుండి గృహ నిర్మాణ, శాఖ ఏఈలు, డీఈలు, యంపిడిఓలు, పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# నవోదయ ఫలితాలలో సత్తా చాటిన ఆల్ఫా విద్యార్థులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 18)

విద్యారంగంలో నిరంతరం అగ్రస్థానంలో నిలుస్తున్న ఆల్ఫా విద్యార్థులు స్థాపించిన మొదటి బ్యాచ్ లోనే తమ ప్రతిభను చాటుకున్నారు. మార్చి 17న విడుదలైన నవోదయ ఫలితాలలో వి ధన్వీన్ కుమార్‌రెడ్డి, నికిల్, అనుష్క నవోదయ విద్యాలయాలో సీట్లు సాధించడం పాఠశాలకు గర్వకారణం. విద్యార్థుల కృషి, పట్టుదలతో పాటు ఉపాధ్యాయుల సమర్థ మార్గదర్శకత్వం ఈ విజయానికి ప్రధాన కారణమని యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వి మాలకొండరెడ్డి, రితీష్ నాయర్, ప్రిన్సిపాల్ వేల్పుల వెంకట్ విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు దేశానికి ఉపయోగపడే ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రామాయపట్నం జెడ్పీహెచ్ హైస్కూల్ తనిఖీ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 18)

ఉలవపాడు మండలం ఎస్ఎస్‌సి ఎగ్జామ్స్ సెంటర్ తనిఖీలలో భాగంగా బుధవారం అనగా ఉలవపాడు ఎస్ఐ జి సుబ్బారావు తమ సిబ్బంది, ఫ్లయింగ్ స్క్వాడ్‌తో కలిసి రామాయపట్నం జడ్పీహెచ్ హైస్కూల్‌ను తనిఖీ చేసారు.



# ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 18)

శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు కలిసిన ఉగాది పచ్చడి జీవితంలో కష్టసుఖాలు కలిసే ఉంటాయన్న అర్థాన్ని సూచిస్తుందని, జీవితం మనకు అందించే ప్రతి అనుభవాన్ని ఆనందంగా స్వీకరించాలని ఎమ్మెల్యే అన్నారు. ఉగాది కొత్త సంవత్సరానికి నాంది పలుకుతూ అందరి జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలు, కొత్త అవకాశాలను తీసుకువస్తుందని తెలిపారు. ఈ శుభసందర్భంలో ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్య సంపదలను అందించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ సంతోషంతో పండుగ జరుపుకోవాలని కోరారు.

# దేశ ఆత్మగౌరవానికి ప్రతీక భగత్ సింగ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)

భగత్ సింగ్ దేశ ఆత్మగౌరవానికి ప్రతీక అని, భగత్ సింగ్ దేశభక్తి స్ఫూర్తితో విద్యార్థి, యువజనలు ఈనెల 23వ తేదీన భగత్ సింగ్ వర్ధంతి పురస్కరించుకొని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, వ్యవసాయ కార్మిక, కార్మిక, యువజన, విద్యార్థి, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన ర్యాలీలు, ధర్నా కార్యక్రమాలలో యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా సమితి పిలుపునిచ్చింది. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 23న నిర్వహించే నిరసన కార్యక్రమాలు సమాయత్త సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ ట్రంప్ సుంకాల యుద్ధం కారణంగా దేశంలోని రైతాంగ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై ఏడు రెట్లు అధికంగా భారం పడిందన్నారు. ఇప్పుడు ఇరాన్ పై యుద్ధంతో ప్రపంచంలోని వస్తు రవాణాకు విఘాతం కలుగుతుందన్నారు. పాలకులు తమ ఇష్టా రీతిగా ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా విద్యుత్ సవరణ చట్టాలు తెచ్చారన్నారు. రైతు, పేదా తేడా లేకుండా విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించారన్నారు. దీని కారణంగా విద్యుత్ బిల్లులు ముందుగానే చెల్లించాల్సి వస్తుందన్నారు. దీంతో వ్యవసాయం, పేదల బతుకులు ఛిద్రమయ్యే పరిస్థితి దాపురించింది అన్నారు. అలాగే విత్తన సవరణ బిల్లు తో దేశీయ రైతాంగం తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది అన్నారు. విదేశాల కంపెనీలకు చెందిన జన్యు మార్పిడి విత్తనాలు, నకిలీ విత్తనాలు ఇష్టం వచ్చిన ధరలకు, దేశంలో అమ్ముకునేందుకు అనుమతులు ఇచ్చారన్నారు. దేశీయ రైతాంగానికి సక్రమంగా దిగుబడులు రాకపోయినా, ప్రశ్నించే హక్కు గాని, నష్టపరిహారం అడిగే హక్కు గాని దేశీయ రైతాంగానికి లేదు అన్నారు. గతంలో రైతాంగానికి ఉన్న విత్తన రక్షణ చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కి, విదేశీ కంపెనీల లాభాల కోసమే నూతన విత్తన సవరణ చట్టాన్ని తెచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 23న భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా నిర్వహించే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అమెరికాతో ద్వై పాక్షిక ఒప్పందాన్ని దేశీయ రైతాంగ జీవితాలను ఫణంగా పెట్టే విధంగా చేసుకొని వచ్చారన్నారు. మన ఎగుమతులపై అమెరికా 17% సుంకాలు విధిస్తుంటే, అమెరికా నుండి దిగుమతి అయ్యే వస్తువులకు ఎటువంటి శుంకాలు విధించకపోవడం గొప్ప ఒప్పందమా అని ప్రశ్నించారు. దీనిని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఆర్‌ఎస్‌ఎస్ వంటి సంస్థలు పొగడటం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల హనుమంతరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తీరును విమర్శించే రాష్ట్ర ప్రభుత్వాలపై సిబిఐ, ఈడి వంటి పరిశోధక సంస్థల ద్వారా దాడులు చేయిస్తూ, నిరంకుశంగా బిజెపి పాలన సాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టి పార్టీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చిన వి బి జి రాంజీ పథకం మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకే అని ధ్వజమెత్తారు. 10 శాతం నిధులు కూడా కట్టలేక నాన్న ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలను 40% నిధులు ముందుగా డిపాజిట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేయటం వెనుక ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర దాగి ఉందని పేర్కొన్నారు. చెప్పాలి యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఏఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఎంఎస్ సాయి మాట్లాడుతూ 44 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏపీ రైతు కూలీ సంఘం నాయకురాలు ఎస్ లలిత కుమారి, రెడ్ స్టార్ నాయకులు భీమవరపు సుబ్బారావు, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ రాజశేఖర్ , అరుణోదయ నాట్యమండలి రాష్ట్ర నాయకులు చొప్పర జాలన్న ఈ నెల 23 కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని కోరారు.



# నవోదయలో సిద్ధార్థ విద్యార్థుల ఘన విజయం

### ముగ్గురు విద్యార్థులు ఎంపిక
### పాఠశాల ప్రతిష్టను పెంచిన ప్రతిభ




(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, మార్చి 18)

మండలంలోని ముటుకులలో గల సిద్ధార్థ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్షల్లో మెరిసి పాఠశాల ప్రతిష్టను మరింత పెంచారు. 2026-27 విద్యా సంవత్సరానికి నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ముద్ద అవినాష్, ఎం మాధవి, టి సంతోష్‌రెడ్డి ఎంపికై తమ ప్రతిభను చాటుకున్నారు. సోమవారం విడుదలైన ఫలితాల్లో ఈ ముగ్గురు విద్యార్థులు ప్రవేశానికి అర్హత సాధించడం పాఠశాలలో ఆనందోత్సాహాలను నింపింది. డిసెంబర్‌లో జరిగిన ఈ ప్రవేశ పరీక్షకు హాజరైన విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో కృషి చేసి మంచి మార్కులు సాధించి విజయాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మానుకొండ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల అంకితభావం కలిసి వచ్చిన ఫలితమే ఇది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా సరైన మార్గదర్శకత్వం ఉంటే పెద్ద విజయాలు సాధించగలరని మా విద్యార్థులు నిరూపించారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు కూడా విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నవోదయ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలో ప్రవేశం సాధించడం ద్వారా ఈ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది పడిందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# శ్రీ పరాభవ నామ ఉగాది శుభాకాంక్షలు పోతినేని శ్రీనివాసరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)

నూతన తెలుగు సంవత్సరం ప్రారంభానికి చిహ్నంగా జరుపుకొనే తెలుగువారి మొదటి పండుగ ఉగాది. నూతన తెలుగు సంవత్సరాది, చైత్రమాసం, పాడ్యమి తిథి, శుక్లపక్షం అన్నీ ఈ పండుగతోనే వస్తాయి. సృష్టి కర్త బ్రహ్మ దేవుడు ఈ రోజు నుంచే సృష్టిని ప్రారంభించినట్లు పురాణాలు తెలియజేస్తున్నాయి. జీవితంలో కష్ట నష్టాలు సంతోషాలు తప్పక ఉంటాయని అన్నిటినీ స్వీకరించాలనేదే ఉగాది పచ్చడి సందేశం. ఈ ఉగాది జిల్లా ప్రజలకు, సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయకుమార్, మద్దిపాడు మండల కూటమి నాయకులకు శ్రీ పరాభవ నామ సంవత్సరమంతా సుఖ సంతోషాలు అందించాలని కోరుకుంటున్నామని తెలిపారు.

# తిరుణాల ఏర్పాట్లను పరిశీలించిన ఎస్ఐ రాజేష్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 18)

మండల పరిధిలోని ఏలూరు మూసీ నది తీరాన వెలసిన శ్రీ అభయాంజనేయ, వరసిద్ధ వినాయక స్వామి వార్ల 21వ వార్షికోత్సవ ఉత్సవాలకు నాలుగు ప్రభలు సిద్ధమవుతున్నాయి. భక్తుల భద్రత దృష్ట్యా పొదిలి ఎస్ఐ రాజేష్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పలు కీలక సూచనలు జారీ చేశారు. భారీ విద్యుత్ ప్రభల ఎత్తు విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. విద్యుత్ తీగలు తగలకుండా తగిన ఎత్తులో ప్రభలను నిర్మించాలని సూచించారు. షార్ట్ సర్క్యూట్ కాకుండా నాణ్యమైన వైరింగ్‌ను మాత్రమే ఉపయోగించాలన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, తోపులాటలు జరగకుండా పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా, ప్రభలను కేటాయించిన స్థలాల్లోనే నిలపాలని సూచించారు. రోడ్ల పై ఎక్కడా రాకపోకలు నిలిచిపోకుండా నిర్వాహకులు సహకరించాలని కోరారు. ఉత్సవాల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆలయ కమిటీ, రాజకీయ పార్టీల ప్రతినిధులను ఎస్ఐ రాజేష్ కోరారు.